

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 25 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 21


# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

సీసీ కెమెరాలతో

ప్రత్యేక నిఘా





2 లో



## సీఎంకు ఫ్యూచర్ సిటీపై ఉన్న ధ్యాస

# హెల్త్ సిటీపై లేదు

బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి హరీష్ రావు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన హరీష్ రావు

హనుమకొండ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: రేవంత్ రెడ్డికి కమీషన్లు తెచ్చే రియల్ ఎస్టేట్ ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే వరంగల్ 'హెల్త్ సిటీ' మీద లేదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. వరంగల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం

మిగతా 7లో..

## ముగిసిన 30 సంవత్సరాల

# అజ్ఞాతం

దళ సభ్యుల నుండి రాష్ట్ర కార్యదర్శిగా అంచలంచలుగా ఎదిగిన దామోదర్

బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ పై 20 లక్షల రివార్డు

2 లో



# సిద్దాపూర్ లో వృద్ధుని దారుణ హత్య



8 లో

## సర్పంచులు బెల్టు షాపులు నడిపితే

# బెల్టు తీస్తా


బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

నియోజకవర్గ కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణం అవుతోంది

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



## ముగిసిన 30 సంవత్సరాల అజ్ఞాతం






ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్) : 30 సంవత్సరాల అజ్ఞాత జీవితానికి ఎట్టకేలకు తెరపడింది. మావోయిస్టు ఉద్యమంలో చురుకైన నేతగా విద్యార్థి దశ నుండి ఉద్యమం వైపు అడుగులు వేసిన బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ మంగళవారం హైదరాబాదులో డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. గురువారం డీజీపీ ఎదుట మావోయిస్టు అగ్ర నేతలు నలుగురు లొంగిపోగా వారిలో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు, ఇద్దరు రాష్ట్ర కమిటీ నేతలు ఉన్నారు. వీరిలో ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ 30 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడుపుతున్నారు. పదవ తరగతి చదువుతున్నప్పుడే విప్లవం వైపు ఆకర్షితుడై అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో చేరిపోయారు. పీపుల్స్ వార్ ఉద్యమంలో పాల్గొన్నారు. అప్పటి పీపుల్స్ వారి పార్టీ నుండి నేటి మావోయిస్టు పార్టీ వరకు పార్టీలో చొక్కారావు ప్రస్థానం అత్యంతం అగ్రస్థానంలో ఉంది. చొక్కారావు పై 20 లక్షల రివార్డును ప్రభుత్వం ప్రకటించింది. కాగా బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ కుటుంబం ఉద్యమం వైపు పీడిత ప్రజల పక్షాన నిలబడి ఎంతగానో నష్టపోవడం జరిగింది. చొక్కా రావు సోదరుడు సైతం ఉద్యమ బాటలోనే ఎన్కౌంటర్లో మృతి చెందాడు. కాగా ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన పోరు కన్నా.. ఊరు మిన్న కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుండగా ఇందులో భాగంగానే మావోయిస్టు అగ్ర నేతలు లొంగుబాట పట్టినట్టు సమాచారం. కాగా బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ బడే నాగజ్యోతికి చొక్కా రావు స్వయానా బాబాయ్ కావడంతో లొంగుబాటు అనంతరం బడే చొక్కారావు నాగజ్యోతికి మద్దతుగా ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటారని ప్రచారం సాగుతుంది.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం!



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం నుంచి నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఇంటర్మీడియట్ బోర్డు చీఫ్ సూపరిండెంట్ పి. శ్రీదేవి తెలిపారు. మండలంలోని ఏకేవీఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ప్రథమ సంవత్సరం 300 మంది, ద్వితీయ సంవత్సరం 287 మంది విద్యార్థులు కలిపి మొత్తం 587 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. పరీక్షలు మార్చి 18 వరకు కొనసాగనున్నాయి. నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం సెంటర్ ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివో కవిత, అడిషనల్ చీఫ్ సూపరిండెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు,పులిహార ప్రసాదంకి వేలం పాటలు

గీసుగొండ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శ్రీ కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహ స్వామి లడ్డు పులిహార వేలం పాటలు ఈనెల 27న వేలంపాలు నిర్వహించినట్టు ఈవో ప్రసాద్,ఆలయ ధర్మకర్త శ్రీనివాసులు తెలిపారు.ఈ వేలం పాటలో బ్రాహ్మణులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్ట ఏర్పాట్లు,**

**పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్**



హనుమకొండ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఐఈవో గోపాల్, డీఈవో గిరిరాజ్ గౌడ్, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ప్రవేశ



ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్ లో త్రాగు నీరు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు, పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండేవిధంగా సీపీలు, ఎస్పీలు చర్యలు చేపట్టాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదని తెలిపారు. ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా అడిగిన అంశంపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరాలు వెల్లడించారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ , జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య , జిల్లా రవాణాశాఖ అధికారి వేణుగోపాల్, పరకాల మునిసిపల్ కమిషనర్ అంజయ్య, కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

**జిల్లా కలెక్టర్ - డా.సత్య శారద**

**కొమ్మాల జాతరపై పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష**

గీసుగొండ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోనే ప్రసిద్ధమైన శ్రీ కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతరను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పేర్కొన్నారు.కలెక్టరేట్ లో మంగళవారం గీసు కొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి మార్చి 8 వరకు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పోలీస్, ఆరోగ్య, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్,పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, పౌర సంబంధాల, అగ్నిమాపక తదితర శాఖలు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో విద్యుత్



అలంకరణలు, చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయం, అన్నదాన కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని సూచించారు.సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రారంభం కానున్న
# ఇంటర్ పరీక్షలు

## పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
## జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు
## కంట్రోల్ రూమ్ ఏర్పాటు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నిర్వహణ కు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్ లతో కలిసి మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8605 విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు, ఇందులో 4211 ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందుకు జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాలలో క్లాక్ రూమ్ సౌకర్యం ఉండాలని, ఎట్టి పరిస్థితి లో మొబైల్ ఫోన్ లను లోపలికి తీసుకపోకుండా పక్కాగా నిఘా పెట్టాలన్నారు. విద్యార్థులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఈ సారి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా హాల్ టిక్కెట్ పైన క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశారని తద్వారా ఆ కోడ్ ను స్కాన్ చేస్తే సంబంధిత







పరీక్ష కేంద్రాల వివరాలను తెలుపుతుందన్నారు.అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టెలి మానస్ నెంబర్ 14416 కి ఫోన్ చేస్తే నిపుణులు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. అలాగే విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకో ను టకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9550371371 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే ముందస్తుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్ష కేంద్రాల్లోని కల్పించిన వసతులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండాలన్నారు ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మం దులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీ సు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికా రులకు సూచించారు, అలాగే జవాబు పత్రాలను పకడ్బందీగా తీసుకువెళ్లేం దుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటు తో పాటు ప్రశ్న పత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లే సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయు టకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి , తహసీల్దార్ లు, విద్యాశాఖ, మె డికల్, ఆర్టీసీ సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

## స్వీట్లు పంపిణీ చేసిన మండల యూత్ నాయకులు

పలిమేల ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకల సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కేక్ కటింగ్ చేసి స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీనుబాబు సేవలను కొనియాడారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి నాయకత్వాన్ని మరింత బలపరచాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ రాజలింగు, జనగామ లక్ష్మయ్య, మందుల తిరుపతి, బాడిష సారయ్య, ఎర్రవెల్లి వసంతరావు, చెన్నూరి వెంకటస్వామి,



కమల శ్రీనివాస్, బండారి మధు, వేములవాడ మహేష్, బౌత్ రామచంద్రం, యూత్ నాయకులు మోతే ఉమేష్, కలుగురి రాజకుమార్ మరియు తదితరులు పాల్గొనారు.



## సిసిరోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 24 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయలతో సుందర్రావు మాస్టర్ ఇంటి నుండి ఎస్కే సర్ఫుద్దీన్ ఇంటి వరకు సిసి రోడ్డు శంకుస్థాపన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల చేయడం జరిగిందినాయకులు మాట్లాడుతూ అన్ని గ్రామాలు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉప సర్పంచ్ సిర్బుద్ధి న్ (సన్నీ)పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు చిడెం సాంబశివరావు ( శివ) యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెం సాయి కొండపర్తి సీతాదేవి అశోక్ కొండపర్తి సాయి ప్రసన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించడం అభినందనీయం

## రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలి
## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
## తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో
## భూపాలపల్లి పోలీసుల ప్రతిభ



భూపాలపల్లి, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:క్రీడల్లో రాణించడం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. సైబరాబాద్ కమిష నరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాల్గవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీల్లో భూపాలపల్లి జిల్లా పోలీస్ సిబ్బంది పలు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని నిలబెట్టారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ విజేతలను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.బాస్కెట్బాల్ 2 బ్రాంజ్ మెడల్స్ వెంకటేశ్వర్లు (సీఐ, మహాదేవపూర్)రమేజ్ హుస్సేన్ (పిసి 1232, ఏఆర్ హెడ్క్వార్టర్స్)ఆర్మ్ రెజ్లింగ్ గోల్ మెడల్.కాశీరాం, రిజర్వ్ ఇన్స్పెక్టర్, భూపాలపల్లి లు సాధించగా ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.

## పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్): పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. 25.02.2026 బుధవారం నుంచి 18.03.2026 బుధవారం వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు,14.03.2026 శనివారం నుంచి 16.04.2026 గురువారం వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో 1981 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు, 1860 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చీటింగ్ వంటివి జరగకుండా చూడటానికి ముగ్గురు అధికారుల బృందంతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ , ఇద్దరు అధికారులతో కూడిన ఒక సిట్టింగ్ స్క్వాడ్ టీమ్ ను ఏర్పాటు చేశామని అన్నారు.విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్లు,ఏటూరు నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో





పరీక్షలు రాసే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి తుపాకుల గూడెం నుంచి ఏటూర్ నాగారం వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు పేరూరు నుంచి వాజేడు వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు వెంకటాపురం నుంచి వాజేడు వరకు, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జాకారం పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుంచి జాకారం వరకు, టీజీ ఎమ్మెస్ బండారుపల్లిలో పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుంచి బండారుపల్లి వరకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడ్వాయి పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థులకు బీరెల్లి రంగాపూర్ నుంచి తాడ్వాయి వరకు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు కేవలం హాల్టికట్ తప్ప ఎలాంటి వస్తువులను తీసుకు వెళ్లడానికి అనుమతి లేదని, తమ వస్తువులను భద్రపరచడానికి క్లోక్ రూమ్ సిద్ధం చేశామని,పరీక్ష కేంద్రాల సమీపంలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బి.ఎస్.ఎన్ సెక్షన్ 163 ( సిఆర్పిసి 144) అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల విషయంలో విద్యార్థులకు సందేహాలు తలెత్తితే ప్రత్యేకంగా డిస్టిక్ కంట్రోల్ రూమ్ 9390959967, 6281556365 నెంబర్ లను సంప్రదించవచ్చని , విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాలకే చేరుకోవాలని మధ్యాహ్నం 12 గంటల కు పరీక్ష పూర్తి అయిన తరువాతనే పరీక్షా కేంద్రాల నుంచి బయటికి వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీఈవో, ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### దివ్యాంగులకు లాప్ ట్యాప్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్


హనుమకొండ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఐదుగురు దివ్యాంగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ల్యాప్ ట్యాప్ లను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు దివ్యాంగులకు ల్యాప్ ట్యాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సామాజిక వేత్త ఈ. వి. శ్రీనివాస్ రావు, ఎఫ్ ఆర్వో రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్, 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ రామకృష్ణారావు



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్,10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ లోని డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి కార్యదర్శులు డా. యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు తప్పనిసరిపరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, కఠిన తనిఖీల అనంతరం మాత్రమే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా సానుకూల వాతావరణం విద్యార్థులు ఒత్తిడికి



లోనుకాకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలన్నారు. ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. జిల్లా స్థాయిలో విస్తృత ఏర్పాట్లు వీడియో కాన్ఫరెన్స్కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం 1544 మంది వృత్తి



విద్యా కోర్సు (1వ సంవత్సరం) 298 మందిరెండవ సంవత్సరం 1586 మంది వృత్తి విద్యా కోర్సు (2వ సంవత్సరం) 350 మంది మొత్తం: 3778 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించబడతాయని, విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.10వ తరగతి పరీక్షల కోసం 20 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 3544 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డిపిఓ శ్రీలత, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఆర్టిఓ మహమ్మద్ సంధాని, ఎస్టీఓ జీవన్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయండి

## విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్లోని డా బిఆర్ అంబేడ్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని స్పష్టం చేశారు.





విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే పీఎంశ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ములుగు జిల్లా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గది నుంచి జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 10 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 1981 మంది, ద్వితీయ సంవత్సరం లో 1860 మంది మొత్తం 3841 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 తరగతి పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3290 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఐ ఈఓ, డీఈవో, ఎన్పీడీసీఎల్ డిఈ డిటిఓ, టీజీఎస్ఆర్టీసి డిఎం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఇంటర్,10వ తరగతి పరీక్షలు నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి

## సీఎస్ రామకృష్ణారావు



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 24మేజర్ న్యూస్): రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్లోని డా బిఆర్ అంబేడ్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, కృష్ణ ఆదిత్య,నికోలస్ తదితర ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ,పిఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్,ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 18 కేంద్రాలు ఏర్పాటు చేశామని,మొదటి సంవత్సరంలో 4158 మంది,2వ సంవత్సరం లో 4129 మంది, మొత్తం 8287 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.10 తరగతి పరీక్షలకు 45 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 8157 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.ఇంటర్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ)అనిల్ కుమార్, విజయలక్ష్మి, డీఈఓ రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, జిల్లా వైద్యాధికారి డా రవి రాథోడ్, ఆర్టిఓ క్రిష్ణవేణి, ఆర్టీసీ డిఎం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలి

## అక్రమ రవాణాపై రాజీ లేదు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, టీజీఎండీసీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కొడవటంచ దేవాలయ జాతర ఏర్పాట్లు, రైతులు యూరియా బుకింగ్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, టీజీఎండీసీ శాఖలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణాపై సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టాలని సూచించారు.అక్రమంగా ఇసుక తరలించినట్లయితే తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి రిమాండ్కు పంపించాలని ఆదేశించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు అనుమతి లేదని, డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు.ఇసుకను నియోజకవర్గ ప్రజల అవసరాలకే వినియోగించాలని, జిల్లా దాటి తరలించరాదని పేర్కొన్నారు. ట్రాక్టర్ల ద్వారా మాత్రమే రవాణా చేయాలని, తవ్వకాలలో యంత్రాలు వినియోగించకుండా మానవ వనరులను ఉపయోగించాలని సూచించారు. అక్రమ నిల్వలు గుర్తించిన వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను కూపన్ విధానంలో సరఫరా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తప్పుడు పత్రాలు సమర్పించినట్లయితే సంబంధిత వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుకపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. గృహనిర్మాణ శాఖ ద్వారా అవసరమైన ఇసుకపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అవసరాలకు ఇసుక అందేలా చూడాలని, జిల్లా వెలుపలికి తరలింపును పూర్తిగా అరికట్టాలని పేర్కొన్నారు. పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను సిద్ధం చేసి అదనపు ఇసుక సరఫరాను నియంత్రించాలని సూచించారు. అక్రమ రవాణా జరిగితే వెంటనే కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి రిమాండ్కు పంపించాలని ఆదేశించారు.25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కొడవటంచ దేవాలయ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య చర్యలు, తాగునీరు, ఆరుగుదొడ్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.జిల్లాలో యూరియా కొరత లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహనిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మైనింగ్ ఏడీ జయరాజ్, టీజీఎండీసీ పీఓ రామకృష్ణ, నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్ల ప్రాజెక్టు స్థాయి సమావేశం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు



తొర్రూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని పెద్దవంగర, నెల్లికుదురు, తొర్రూరు మండలాల లోని అంగన్వాడి టీచర్స్ తో ప్రాజెక్ట్ స్థాయి సమావేశం మండల పరిషత్ కార్యాలయము తొర్రూరు నందు నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి సిడిపిఓ కమలాదేవి, ఏ సి డి పిఓవిజయ లక్ష్మి, తొర్రూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు మెడికల్ ఆఫీసర్, తొర్రూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ హాజరు హాజరు కావడం జరిగింది. మంగళవారం ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులతో సమన్వయం తో విధులు నిర్వహిస్తూ తల్లి బిడ్డల సంక్షేమం ద్వారా లబ్ధిదారులకు అందించే సేవలను ప్రజా ప్రతినిధుల సహకారంతో నాణ్యమైన సేవలను అందించాలని గ్రామ స్థాయి సమావేశాలకు అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా హాజరు అయి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను వివరించాలని ఆయన పేర్కొన్నారు. అడ్వకేట్ రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ సివిల్స్ గృహ హింస చట్టం



, బాల్య నిరోధక చట్టము, పిఓ సిఎస్ఓ చట్టం అవగాహన కల్పించారు.మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ అబార్షన్, పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సిడిపిఓ, ఏ సి డి పి ఓ మాట్లాడుతూ అబార్షన్ జరగకుండా అంగన్వాడి కేంద్రాలను అర్హులైన జంటలను గుర్తించి వారికి లింగ వివక్షత పై అవగాహన కలిగిస్తూ, కడుపులో ఉన్నది ఆడబిడ్డ అని తెలిసి అబార్షన్ చేయించుకోవడం చట్ట రీత్యా నేరము కావున అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవగాహన కలిగించాలని సూచించడం జరిగినది, అలాగే గృహ హింసా చట్టము మరియు పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు , ప్రమాదం గురయ్యే తల్లులు మరియు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆడపిల్లను ఎవరైనా పెంచలేని,పోషించలేని స్థితిలో ఉంటే డిపార్ట్మెంట్ కు తెలియజేసినట్టు ఐతే ఆ గర్ల్ చైల్ ను డిపార్ట్మెంట్ చేరదీసి వారికి శిశు గృహాలో చేర్పించి వారికి అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సూపర్వైజర్స్ మల్లేశ్వరి, శ్రీదేవి, ఉషారాణి, శోభా, సునీత, నాగమణి, సరిత, విజయ, పోషణ అభి యాన్ కోఆర్డినేటర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# రెండున్నర సంవత్సరాలలో కన్నాయిగూడెం మండల అభివృద్ధి శూన్యం

**బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం**

**కెసిఆర్ ప్రభుత్వంలోనే కన్నాయిగూడెం మండలం అభివృద్ధి**

**ప్రలోభాలకి కార్యకర్తలు లొంగొద్దు... వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి,**

**మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య ): రెండున్నర సంవత్సరాల కాలంలో కన్నాయిగూడెం మండలానికి మంత్రి సీతక్క చేసిన అభివృద్ధి ఏమి లేదని ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా బడే నాగజ్యోతి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటన నేపథ్యంలో స్థానిక ప్రజలకి ఎలాంటి లాభం లేదని అర్థమైందని అన్నారు. గతంలో రెండు మూడు సార్లు మంత్రుల పర్యటనలు, ముఖ్యమంత్రి పర్యటనల పేరుతో ప్రజాధనం వృధా చేయడం తప్ప స్థానిక మండల ప్రజలకి ఎలాంటి లాభం జరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడుసార్లు దేవాదుల ప్రాజెక్టును సందర్శించారని, అయినప్పటికీ ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని ఆమె ఆరోపించారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఉమ్మడి ఏటూరునాగారం నుంచి కన్నాయిగూడెం మండలం నూతనంగా ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపించారని, మా ప్రభుత్వం హయాంలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం పూర్తి చేసి పాలనను మండల ప్రజలకు అందుబాటులో ఉంచామని అన్నారు. ములుగు జిల్లాలోనే చిట్టచివరి మండలం అయినటువంటి కన్నాయిగూడెం మండలాన్ని స్థానిక మంత్రి సీతక్క ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి నేటి వరకు సీతక్క కన్నాయిగూడెం మండలానికి ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. మంత్రి సీతక్కకి పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యటనశాఖ కేటాయిస్తే బాగుంటుందని నాగజ్యోతి ఎద్దేవా చేశారు.దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఇతర జిల్లాలకు తరలిస్తు స్థానిక మండలానికి కనీసం సాగు, త్రాగు నీరు అందించటానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పట్ల మంత్రి సీతక్కకి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కన్నాయిగూడెం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మరియు మాజీ ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో అవకాశం ఇస్తామని మాయమాటలు చెప్పి మాట వినని ప్రజాప్రతిని ధులను గతంలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వమని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.2028 సంవత్సరంలో బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆధ్వర్యంలో మళ్ళీ అధికారంలోకి వస్తామని స్థానిక కార్యకర్తలు ఎవరూ కూడా భయపడకుండా ఉండాలని అధికార పార్టీ నాయకులు ఎలాంటి ఇబ్బందులు గురి చేసిన జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, నేను అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్నపేట మాజీ సర్పంచ్ ఆలం ప్రభాకర్ మరియు జిల్లా సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, దేవర సుధాకర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడి జన్మదిన వేడుకలు



మహాదేవపూర్, ఫిబ్రవరి 24.మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు అంబాల చంద్రమౌళి 42వ జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్, బిజెపి మండల నాయకులు కన్నబోయిన ఐలయ్య, దడిగల వెంకటేష్. తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కుడిమేత సమ్మయ్య మన్నె సీమ జిల్లా కార్యదర్శి రాంబాబు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం,ఉపాధ్యక్షులు కోలుగురి శ్రీకాంత్. ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్. చింతకుంట రాము తదితరులు పాల్గొన్నారు

# దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



కాళేశ్వరం, ఫిబ్రవరి 24: మేజర్ న్యూస్ సూర్య: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన సందర్భంగా కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, శ్రీను బాబు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని దేవుడిని ప్రార్థించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక శాంతి హోమాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించారు. శుభానంద పార్వతి అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చనలు చేసి, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ, దుద్దిళ్ల శ్రీను బాబు ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, ఆయనకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్ మాజీ దేవస్థాన డైరెక్టర్లు మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్తమ్మ, వార్డ్ సభ్యులు లేతకారి కవిత,బొల్లం రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెల్లి నాగరాజు మాచెర్ల కిరణ్ మాచెర్ల అరుణ్ దూది వెంకటస్వామి నగునూరి రమేష్, కొండ్ర శ్రీనివాస్, కంకణాల బాపు, సంతోష్, నబి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంకు ఫ్యూచర్ సిటీపై ఉన్న ధ్యాస.. హెల్త్ సిటీపై లేదు



మొదటి పేజీ తరువాయి..

పరిశీలించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మా దెబ్బకే సీఎంకు సోయి వచ్చిందని, మొన్న మేము దేవాదుల ప్రాజెక్టును సందర్శించినప్పుడు, సమ్మక్క బ్యారేజీలోని 10 మోటార్లలో కేవలం 6 మాత్రమే నడుస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట 1700 క్యూసెక్కులు కూడా ఎత్తడం లేదని ఎత్తిచూపామన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఏ విధంగా దెబ్బతింటుందో ప్రజల ముందు ఉంచామన్నారు. ఆ దెబ్బకు తెల్లారి ముఖ్యమంత్రి హడావిడిగా రివ్యూ చేసి అన్ని మోటార్లు నడపాలని ఆదేశించారన్నారు. ఇది బీఆర్ఎస్ విజయమే కాదు, రైతుల విజయం అన్నారు. డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప పనులు కావడం లేదన్నారు. మంత్రులు దేవాదుల ప్రాజెక్టు తమ ప్రాధాన్యత అని పదేపదే చెప్తున్నారు కానీ చేతల్లో మాత్రం చివరి ప్రాధాన్యతగా మారిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 7300 కోట్లు ఖర్చు పెట్టి 3 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్చి 2026 నాటికి పూర్తి చేస్తామంటే, ఉత్తమ్ కుమార్ రెడ్డి 2027 మార్చి డెడ్ లైన్ పెట్టారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఏమో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మరో కొత్త డెడ్ లైన్ పెట్టారన్నారు. రోజుకో డేట్ మారుతోందే తప్ప ప్రాజెక్టులో అంగుళం పని కూడా ముందుకు సాగడం లేదన్నారు. భూసేకరణకు నిధులు విడుదల చేయడం చేతకాని రేవంత్ రెడ్డి, ఉన్న మోటార్లను నడపలేక రైతుల పంటలు ఎండిపోయేలా చేస్తున్నాడన్నారు. రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి గోదావరి మీద ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరిపై అనేక బ్యారేజీలు నిర్మించి, 312 కిలోమీటర్ల మేర గోదావరిని నిండుకుండలా సజీవంగా ఉంచిందన్నారు. తొమ్మిది ఏళ్లలో మేం 48 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే, మీ రెండున్నరేళ్లలో కనీసం లక్ష ఎకరాలకైనా నీళ్లిచ్చారా అని ప్రశ్నించారు. ఇరిగేషన్ మీద అసెంబ్లీలో మాట్లాడతామని ముఖ్యమంత్రి అంటున్నారని, మేము మీ సవాలును స్వీకరిస్తున్నామని అన్నారు. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలే న్యాయ నిర్ణేతలు. ఎవరు ఏం చేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందామన్నారు.మొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూలో మాట్లాడుతుంటే, ఆయనను ఆపి కడియం శ్రీహరికి దేవాదులపై మంచి నాలెడ్జ్ ఉంది, నెక్స్ట్ రివ్యూలో ఆయనను పిలవండి అని సీఎం అనడం ఇరిగేషన్ మంత్రిని అవమానించడమే అని అన్నారు. నీ సొంత క్యాబినెట్ మంత్రికే ఏమీ తెలియదని సీఎం చెప్తుంటే, ఇక వేరే వాళ్లతో ఎలా పనులు చేయిస్తారని ప్రశ్నించారు. దేవాదులను పక్కనపెట్టి ఆంధ్రాకు నీళ్లు ఎలా వదులుతున్నావో, నల్లమల సాగర్ కు ఎలా సహకరిస్తున్నావో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ముందు ఆ 10 శాతం పనులు పూర్తి చేసి రైతుల పొలాలకు నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్



స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోందని అన్నారు. ఈ ఆసుపత్రి 2024 దసరాకే ప్రారంభం కావాల్సిందన్నారు. కేసీఆర్ ఉండి ఉంటే ఈపాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి అని అన్నారు. రోగుల బంధువుల కోసం కేసీఆర్ ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించింది. రోడ్ నెట్వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారన్నారు. కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే నిర్లక్ష్యం చేశారన్నారు. హెల్త్ సిటీకి నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి కావాలో పెట్టిందన్నారు. కానీ మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారని, 2 వేల పడకల ఈ ఆసుపత్రికి 2 వేల మంది నర్సులు, 15 వందల మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలన్నారు. ఇంతవరకు రిక్రూట్మెంట్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా, నోటిఫికేషన్ ఇచ్చారా, కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా, లేక బస్తీ దవాఖానానా అన్నారు. ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో




బస్తీ దవాఖానాలు పెట్టామన్నారు. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండన్నారు. వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలన్నారు. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహారదీక్షకు దిగుతామన్నారు. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వరంగల్ ఎంజీఎంఆసుపత్రిలో మందులు లేవు అని, ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. పాత కబుర్లనే తీపి కబుర్లుగా సీఎం చెప్తున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో మైసయ్య అనే రిటైర్డ్ ఎస్సై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయాడన్నారు. వెంటనే పీఆర్సీ అమలు చేసి, బకాయిలు చెల్లించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ స్కీమ్ తెచ్చిందన్నారు. ఉద్యోగులకు 1శాతం కంట్రిబ్యూషన్ తో, జర్నలిస్టులకు పూర్తిగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించామన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం జర్నలిస్టులను చూస్తేనే విసుక్కుంటోందన్నారు. కేసీఆర్ రూ. 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి అయినా కేటాయించిందా అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడేషన్ కార్డ్ ఇచ్చారా, జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కు ప్రభుత్వమే ప్రీమియం చెలించాలన్నారు. లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను, జర్నలిస్టుల హెల్త్ స్కీము సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్ ను, ఆమనగల్లులో బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి నిర్మించాలన్నారు. ఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుందన్నారు. కేసీఆర్ మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్ తో కడుతున్న ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు దిశా నిర్దేశం**

వరంగల్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, అలాగే పదవ తరగతి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయం కలిగిన తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి



పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్కు ఏర్పాటు చేయాలని సూచించారు.మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించరాదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి చీటింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని పోలీస్ పహారాలో పరీక్షా కేంద్రాలకు తరలించి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని




సూచించారు.సమయానికి ముందుగానే పరీక్షా సెంటర్లకు విద్యారులు చేరుకునే ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు తెచ్చే పుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ , అవసరమైన స్టేషనరీతో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీధర్ సుమన్, ఆర్టీసీ డిఎం మేనేజర్ అర్పిత, డిఎంహెచ్ ఓ సాంబశివరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

# ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి అని సూచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తొర్రూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హైదరాబాద్ లో ఉన్న ఆయన సొంత నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీకి లభించిన ప్రజాభిమానం, స్థానిక నాయకత్వం సమిష్టి కృషి ఫలితమే ఈ విజయమని సీఎం పేర్కొన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమన్వయం ప్రశంసనీయమని అన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి నాయకుడికి, పార్టీ అభ్యర్థులకు, తన తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ఆశయాలు, నియోజకవర్గ అవసరాలపై కూడా చర్చించినట్లు సమాచారం. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశం పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్'**



భూపాలపల్లి సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 'ఆల్ ది బెస్ట్' తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు.పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన దశ అని పేర్కొంటూ, క్రమశిక్షణ సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా యంత్రాంగం తరపున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు సమకూర్చినట్లు వెల్లడించారు.విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావద్దని సూచిస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని కోరారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షలకు సంబంధించిన సలహాలు, సందేహాలు లేదా పరీక్షా కేంద్రాల సమాచారం కోసం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు: 9705299368మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు: 8008878060 విద్యార్థులందరికీ విజయవంతమైన పరీక్షలు కావాలని జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచులు బెల్టు షాపులు నడిపితే బెల్టు తీస్తా

**నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయతీలకు 15రోజులలోపు 5లక్షలు మంజూరు**

**మీ పిల్లలను బాగా చదివించండి, మద్యపానానికి దూరంగా ఉండండి**



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్ (సూర్య):బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని అయనబంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేసిన మహనుభావుడని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివునిపల్లిలోని లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బంజారా ఆడపడుచులు సాంప్రదాయ వస్త్రాధారణతో పాటలు పాడుతూ,



నృత్యం చేస్తూ సందడి చేశారు. చివరలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సైతం నృత్యం చేసి వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బంజారా సమాజానికి మార్గదర్శిగా నిలిచిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమైనవని పేర్కొన్నారు. బంజారా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే కాకుండా వారి అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల ద్వారా బంజారా సమాజాన్ని ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. తన జీవితమంతా బంజారాల అభ్యున్నతికే అంకితం చేసిన సంతు సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఎంపీ పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, పరిశుభ్రత రంగాల్లో అభివృద్ధి సాధించి, గ్రామాలను మోడల్ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దే దిశగా సర్పంచులు కృషి చేయాలని సూచించారు. బంజారా జాతి అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని తండాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అవసరమైన నిధులను ఎంపీ, ఎమ్మెల్యే నిధుల నుంచి కేటాయిస్తామని తెలిపారు.సేవాలాల్ ఆశీస్సులతో అందరం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఆడపిల్లల విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, కష్టపడి చదివించి ఉన్నత స్థాయికి చేరేలా ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి 1739లో ఒక చిన్న మారుమూల తండాలో జన్మించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాలలో చైతన్యం కల్పించేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణం వేగంగా నిర్మాణం అవుతోందని, ఆ భవన నిర్మాణం పూర్తి అయితే మన ఏ కార్యక్రమైనా అందులోనే చేసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయితీలలో గ్రామ పంచాయతీ భవనాలు లేని తండాలకు వెంటనే గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని తండాలకు ఇప్పటికే బిటీ రోడ్లు వేసామని, ఇంకా ఏమైనా ఉంటే వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. తండాలలో త్రాగు నీరు, డ్రైనేజి, సిసి రోడ్ల వంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయతీలకు 15రోజులలో 5లక్షల నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో అధిక ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు. మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా సర్పంచులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచులు బెల్ట్ షాపులు నడుపుతున్నట్లు తనకు తెలిస్తే వారి బెల్ట్ తీస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, సేవాలాల్ గురు బి.రమేష్ మహారాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారెజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, మున్సిపల్కౌన్సిలర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు , 27 తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సిద్దాపూర్ లో వృద్ధుని దారుణ హత్య

హసన్ పర్తి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. హసన్పర్తి ఇన్స్పెక్టర్ వట్టి చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. హసన్పర్తి మండలం సిద్దాపూర్ కు చెందిన బాల్నే మొగిలి(70) హనుమకొండలోని అమృత హాస్పిటల్ లో 20 సంవత్సరాల నుంచి సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ, తన కొడుకు రాజ కుమారు, తల్లి సరోజనలతో ఆమకొండలోనే జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం మొగిలి తల్లి సరోజన మరణించింది దీంతో మొగిలి తన సొంత గ్రామం సిద్దాపూర్ లోని తన ఇంటిలో ఉంటున్నాడు. అంతకుముందే తన మరదలైన వంగ ఇందిరా నివాసముంటుంది. ఇద్దరు ఒక ఇంటిలో ఉండడం కుదరదని బాల్నే మొగిలి తన మరదలు ఇందిరకు చెప్పి వెళ్ళిపోమన్నాడు. ఆమె ఇంటిలో నుంచి





వెళ్ళిపోలేదు. ఇద్దరికీ తరచూ గొడవలు అవుతున్నాయి ఈ క్రమంలో తన కొడుక్కి కూడా చెప్పుకున్నాడు. ఇందిరా ఇంటిలో నుంచి వెళ్లిపోవడానికి ససేమిరా ఒప్పుకోలేదు. కోపం త్రిపురాలైన కోపోద్రిక్తురాలైన ఇందిరా మంగళవారం ఉదయం బాల్నే మొగిలిని కత్తులతో దాడి చేసి విచక్షణ రహితంగా దాడి చేసింది. మొగిలి బంధువైన వంగ సారంగపాణి రాజకుమారుకు ఉదయం ఫోన్ చేసి మీ తండ్రి ఇంటి వెనకాల చనిపోయి ఉన్నాడని ఫోన్ చేసి చెప్పాడు.వెంటనే వచ్చి చూడగా తన తండ్రి మోహం పైన, నునలు పైన పదునైన ఆయుధంతో కొట్టి చాతి పైన, మెడ చుట్టూ కమిన గాయాలతో చనిపోయి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో డి.సి.పి ధార కవిత, ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు, ఎస్సై శీలం రవి, పోలీసు సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. మృతుని కుమారుడు బాల్నే రాజకుమార్ ఫిర్యాదు మేరకు వంగ ఇందిర పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్




**ఆరోగ్య జనగాంకు శ్రీకారం**

**30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్**

**మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడకుండా చర్యలు**

**యుక్త వయసు లోనే అడ్డుకట్ట సమన్వయముగా పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్య జనగామ కార్యక్రమాన్ని ఆదర్శ ప్రజారోగ్య కార్యక్రమంగా తీర్చిదిద్ది, జనగామ జిల్లాను మధుమేహం, అధిక రక్తపోటు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కట్టుబడి ఉండాలని ₹కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, నిరోధక, ప్రోత్సాహక ఆరోగ్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా జిల్లాలో తొలిసారిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వినూత్న ఆరోగ్య కార్యక్రమం ఆరోగ్య జనగాం కి శ్రీకారం చుట్టారు కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో డిఎంహెచ్వో తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూవివిధ శాఖలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లాలో ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు.కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి ఎంపీడీవోలు, సర్పంచ్ల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వారు సమన్వయంతో పనిచేసి గ్రామ స్థాయిలో ఆరోగ్య




అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. 30 సంవత్సరాల పై బడి ఉన్న ప్రతీ ఒక్కరిని హైపర్ టెన్షన్, దయాబెటీస్ స్క్రీనింగ్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. ముందస్తుగా వాటిని గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా భవిష్యత్ లో చాలా మందికి ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చన్నారు. కార్యక్రమ ప్రారంభం సందర్బంగా జిల్లా లోని అన్ని పీహెచ్సి ల వైద్య అధికారులకు స్క్రీనింగ్ కి సంబందించిన అవగాహన కల్పించి అలాగే క్షేత్ర స్థాయి లో తీసుకోవాలసిన చర్యలను తెలిపారు ఎంపీడీఓ లు, వైద్య తదితర శాఖల అధికారులు మండల స్థాయి లో సమావేశాలను ఏర్పాట్లు చేసి స్క్రీనింగ్ సంబందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని గ్రామాల వారీగా షెడ్యూల్ లను రూపొందించుకోవాలన్నారు. ముందుగా ప్రతీ గ్రామం వారీగా రోజుకి 100 మంది చొప్పున స్క్రీనింగ్ చేయాలనీ, ఆతరువాత మార్చి 2 నుండి ఏప్రిల్ 30 వరకు కార్యక్రమం ద్వారా ప్రెగ్నెంట్, యూత్ యుక్త వయస్సు ఉన్న వారికి స్క్రీనింగ్ పూర్తి చేసి వారికి హెల్త్ కార్డు లను అందించాలన్నారు. అంతే కాకుండ వారు ఎప్పటికి మధుమేహం, అధిక రక్త పోటు బారిన పడకుండా తీసుకోవలసిన ఆహారం అలవాట్లను, యోగ లాంటి సాధనల మీద అవగాహన కల్పించాలన్నారు ఓరియంటేషన్ సమావేశానికి డి ఆర్ డి ఎ వసంత , జిల్లా పంచాయతీ అధికారి నవీన్, జిల్లాలోని వైద్య అధికారులు, పీహెచ్సీ సూపర్వైజర్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం మూడు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.అందులో భాగంగా మంగళవారం నిర్వహించిన మూడవ చివరి విడతలో వర్ధన్నపేట,



పర్వతగిరి, నెక్కొండ నల్లబెల్లి మండలాలకు చెందిన సర్పంచులకు




నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లదే కీలక భూమికి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల వసూలు అంశాలను పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ గవర్నెన్స్కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డీపీవో కల్పన, సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్, 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యా శాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు, ఆర్టి సి అధికారులు, విద్యాశాఖ అధికారు లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు ఉంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.వీసీ లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనగా వీసీ అనంతరం ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 6,445 మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.పరీక్షల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్లైన్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తల్లిదండ్రులు, ప్రజలు, అన్ని వర్గాలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. మల్లికార్జున్, టీఎస్ఎన్పీడీసీఎల్ అధికారి సంపత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి , మున్సిపల్ కమిషనర్, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పంచాయతీ సభ్యులు కీలకం





### టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదినం సందర్భంగా

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

మల్హార్, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా తాడిచెర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందారపు రాకేష్ ఆధ్వర్యంలో తాడిచెర్ల ఎంపీపీ ఎస్సీ కాలనీ స్కూల్లో, రామారావుపల్లి స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసారపు సురేందర్, ఆకుల రాకేష్, జంజర్ల ప్రశాంత్, గుగ్గిళ్ళ రాజ్ కుమార్, ఇందారపు రంజిత్, ఇందారపు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీఓ ఏ రవీంద్రనాథ్ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

మహదేవపూర్ ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్ సూర్య: గ్రామాల అభివృద్ధి, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ పాలక సభ్యులే కీలకమని మహాదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ రవీంద్రనాథ్ అన్నారు. మహదేవపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల పాలక మండలి సభ్యులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా మంగళవారం మొదటి విడతగా 9 గ్రామ





పంచాయతీలకు చెందిన ఏనుబై మంది సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ల వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ పాలనా చట్టల అవగాహన తదితర అంశాలపై అవగాహనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను, మాజీ ఎంపీపీ రాణిబాయి,తహసీల్దార్ రామారావు, టి ఓ టి కుమారస్వామి, తో పాటు పంచాయతీ ఉప సర్పంచ్ లు గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం ఇటీవల జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎంపీడీఓ రవీంద్రనాథ్ ను మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

### దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం

### 27వ సారి రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్



కాటారం, ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ 27వ సారి రక్తదానం చేసి సేవా గుణాన్ని చాటుకున్నాడు.టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారు. హనుమకొండలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు అత్యవసర నిమిత్తం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దుద్దిళ్ల కుటుంబం మంథని నియోజక వర్గంలో ఎనలేని సేవలను అందిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. 27వ సారి రక్తదానం చేయడం పట్ల కడారి విక్రమ్ ను పలువురు అభినందించారు.

## బంక్ యజమానులు నిబంధనలు పాటించాలి




చిట్యాల, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు చేపట్టిన 'అరివే ఆలివ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పెట్రోల్ పంపుల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాలుగు ప్రధాన పెట్రోల్ బంకుల్లో కానిస్టేబుళ్లు అస్లాం, లాల్ సింగ్ లు పెట్రోల్ పంపు ల వద్ద 'నో హెల్మెట్ – నో ఫ్యూయల్' హెల్మెట్ లేనిదే పెట్రోల్ లేదు అనే స్టిక్కర్లను అతికించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని బంక్ యజమానులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారుల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ అధికారులు కోరారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పెట్రోల్ బంక్ యజమానులు పోలీసులకు సహకరించి ప్రమాద రహిత సమాజానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి జాతరకు హాజరైన బడే నాగజ్యోతి

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామపంచాయతీ భూపతిపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి జాతర సందర్భంగా ఆలయకమిటీ ఆహ్వానం మేరకు జాతరకు హాజరై మొక్కుచెల్లించుకున్న ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మరియు మాజీ జెడ్పీ చైర్మన్బడే నాగజ్యోతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ అభయాంజనేయ స్వామి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో గెలిచి ప్రభుత్వం





ఏర్పాటు తరువాత నూతన గుడి నిర్మాణం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కావేరి చిన్ని కృష్ణ,చర్ప కమల సమ్మయ్య, ఆలం రాంబాబు,మాజీ ఎంపీటీసీ మదరి రామయ్య, బెడిక రమేష్,జిల్లా నాయకులు మాచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేంద్ర, యూత్ అధ్యక్షులు నరేడ్ల అశోక్,గ్రామకమిటి అధ్యక్షులు సునార్కని సుధాకర్,నాయకులు జనగాం రవీందర్, పీర్ల భిక్షపతి,కేశవరావు,కావేరి నరసింహారావు,జనగాం లక్ష్మీపతి, దుర్గా రావు కల్వచర్ల నర్సింగరావు, సునారాకని వెంకటయ్య,దుర్గం వెంకటయ్య, బొగ్గుల శ్రీరామ్,తొంగలి,సుమన్, రామారావు,బిఆర్ఎస్వీ నాయకులు దుర్గం రాజకుమార్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

### 53 కిలోల బారి కేకుతో సంబరాలు

కాటారం, ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్: టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 53వ పుట్టినరోజును గుర్తుచేసేలా 53 కిలోల భారీ కేకును కట్ చేశారు. మండల కేంద్రంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీను బాబు జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ తండ్రి ఆశయ సాధనలో మంత్రి శ్రీధర్ బాబుకు వెన్నంటి ఉంటూ అనునిత్యం ప్రజల అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుంటారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడుగా శ్రీను బాబుకు ప్రత్యేక గుర్తింపు పొందారని, యువతకు మార్గదర్శక నిలుస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పరిరక్షణకు కట్టి బడి పనిచేస్తున్న శ్రీనుబాబు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుమల, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షులు సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్, సర్పంచులు కోడిపెల్లి రాము,దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, ఆత్మకూరి రాజయ్య యాదవ్, కామీడీ వెంకటరెడ్డి, కంకణాల రఘు నందన్ రెడ్డి, చీమల రాజు, కొట్టే ప్రభాకర్, గద్దల రమేష్, బీరెల్లి రజినీకాంత్, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నైన గుడి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న

## రిటైర్డ్ అడిషనల్ ఎస్పి దంపతులు

మల్హార్. ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పివి నగర్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నైన గుడి మహ రామలింగేశ్వర స్వామి వారిని మంగళవారం రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పనాకంటి రమాకాంత్ రావు- వారి సతీమణి గీత శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, ఉపసర్పంచ్ లకావత్ సవేందర్, వార్డ్ సభ్యులు శషివర్ధన్, గడ్డం లచ్చయ్య, కుంభం బాపురెడ్డి, కటకం శ్రీనివాస్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# యునైటెడ్ వే హైదరాబాద్ స్వచ్ఛంద సేవా సంస్థ పేదల పాలిట వరం



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లాలో వరద ముంపు గ్రామాల పునర్నిర్మాణంలో భాగంగా కన్నాయిగూడెం మండలం రాజన్నపేట గ్రామంలో మంగళవారం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో రాజన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో రక్షిత మంచినీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ నిర్మించి గ్రామంలో వెనుకబడిన బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు జీవనోపాదుల కల్పన కొరకు వారికి కొన్ని నాలుగు యూనిట్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రాజన్నపేట గ్రామంలో ప్రైమరీ స్కూల్ రెనోవేషన్ వర్క్ లో భాగంగా 15 డ్యూయల్ డెస్క్ బెంచీలు మరియు రెండు టేబుల్స్ మరియు కుర్చీలు అందజేయడం జరిగింది. ఇదేవిధంగా గోవిందరావుపేట మండలం గాంధీనగరంలో మరియు తాడ్వాయి మండలం కాల్వపల్లి లో ఇలాంటి సౌకర్యాల్ని కల్పించడం జరిగిందని సంస్థ నిర్వాహకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కందూరి రాములు, సంస్థ ప్రతినిధులు శ్రావ్య, సుదర్శన్, మరియు గ్రామ సర్పంచ్ పోడం నర్సింగరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి దామోదర్, ఉపసర్పంచ్ పెద్దల సమ్మక్క, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కొయ్యల మహేష్, మల్లెల రాంబాబు, ఫీల్ స్టాప్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కోటంచ దేవాలయ డైరెక్టర్ ను సన్మానించిన పాలకవర్గం



చిట్యాల ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: కొడవడంచ శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానం ఆలయ డైరెక్టర్ గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డి కిష్టయ్యను పంచాయతీ పాలకవర్గం సన్మానించింది. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తౌటం నవీన్, శనిగరం మొగిలి, అల్లం మానస, కోడెల శ్రీలత, మైదం శ్రావ్య, పుల్ల తిరుమల, వేల్పుల లక్ష్మి, మహమ్మద్ సలీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుదిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



మహాదేవపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీనుబాబు జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు శ్రీపాద చౌక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వ సామజిక ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం శ్రీపాద చౌక్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీనుబాబు ప్రజల పట్ల, కార్యకర్తల పట్ల అపారమైన సేవ భావం కలిగిన నాయకుడని, ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకత్వం శ్రీనుబాబుకే ప్రత్యేకత అని వారు కొనియాడారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను సమన్వయంతో ఏర్పాటు చేసిన సీనియర్ నాయకులు కటకం





అశోకును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మహాదేవపూర్ సర్పంచి హసీనా భాను, మాజీ ఎంపీపీ రానీబాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు, ఇర్షాద్, రామకృష్ణ, సుధాకర్,విలాస్ రావు, జవ్వాజి తిరుపతి, లేతకారి రాజబాబు. శ్రీనివాస్ రెడ్డి. మొండయ్య.బెగుళూర్ సర్పంచ్ ఆకుల రాజయ్య. ఉపసర్పంచ్ సదానందం, మహాదేవపూర్ వార్డు సభ్యులు అశ్రర్ ఖురిషి, నయీమ్. మహమ్మద్, చంద్రశేఖర్, తో పాటు కోట సమ్మయ్య, శివరాజ్, సాంబయ్య, సమ్మయ్య, శంకర్. తిరుపతి రెడ్డి, కళాదార్, సంతోష్, సమ్మయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి




చిట్యాల, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: నేటి నుంచి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపర్డెంట్ తోట సురేష్, డివో బి రాజబాబు లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలకు పాల్గొనే ఇన్విజిలెటర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ సురేష్, డివో రాజబాబు లు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8 గంటల వరకు చేరుకోవాలని ఎటువంటి ఎలక్ట్రానిక్ వాచ్ లు, షూస్ ధరించి లోపలికి రాకూడదని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సర పరీక్షకలకు 386 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 354 మంది జనరల్ ఒకేషనల్ పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మోడల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 328 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుంది. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో టీచింగ్ స్టాఫ్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.



# తాడిచర్ల సర్పంచ్ బండి స్వామికి సన్మానం

### హైదరాబాద్లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో
### సన్మానించిన చాట్లపల్లి మల్లికార్జున్

మల్హర్, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చాట్లపల్లి మల్లికార్జున్ మంగళవారం తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామిని ఘనంగా సన్మానించారు. హైదరాబాద్లోని ఆదర్శనగర్లో గల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీస్ లో ఈ కార్యక్రమం జరిగింది.సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాడిచర్ల గ్రామంలోని ఓసిపి మైన్ కు 'డేంజర్ జోన్'లో ఉన్న ఇళ్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సర్పంచ్ బండి స్వామి హైదరాబాద్కు వచ్చారు. గ్రామాభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన పడుతున్న కృషిని తెలుసుకున్న మల్లికార్జున్, ప్రత్యేకంగా సర్పంచ్ను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా మల్లికార్జున్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రణధీర్ రావు పలువురు నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### ఎస్ఐ రేఖ అశోక్
### మోడల్ స్కూల్లో పదవతరగగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

గణపురం రూరల్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. గణపురం మోడల్ పాఠశాలలో మంగళవారం పదవతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. మణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రేఖ





అశోక్ హాజరై విద్యార్థులకు ప్యాడ్ లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ రేఖ అశోక్ హాజరై పదవతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని అన్నారు.ఈ సేవా కార్యక్రమంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, మణికంఠ ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ రజిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆపరేషన్ ప్రసవాలను తగ్గించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 24మేజర్ న్యూస్): ఆపరేషన్ ప్రసవాలను తగ్గించి, నార్మ ల్ ప్రసవాలు పెంచాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో అన్నారు.మంగళవారం జిల్లాలో సిజేరియన్ ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా,పి సి పి



యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు,మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు.ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు.ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల వివరించారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్రచి కిత్సలు నిర్వహించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు.గర్భిణీల ఆరోగ్యం,శిశువుల భద్రత ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.అంతేకాకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి, వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం జిల్లా లోని స్కానింగ్ సెంటర్ లను తరుచు గా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా లో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేశ్, ఐ యం ఏ అద్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్,తొర్రూరు అధ్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి,సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో అందుబాటులో ఉండని వైద్యులపై ఆగ్రహం

### ప్రజలకు మేరుగైన సేవలు అందించాలి
### వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



వర్ధన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరం మేరుగైన సేవలు అందించాలని వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేం ద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కౌన్సి లర్ బేజ్జం పాపరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చూశారు.0ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆసుపత్రి సూపరిడేంట్ బేతం నర్సింహ స్వామిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటు నాణ్యమైన వైద్యసేవలు అం దించాలన్నారు. రాత్రి సమయాల్లో ఆసుపత్రిలో వైద్యులు అదుబాటులో లేకపోవండతో పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు అందుబాటులో ఉండటం లేదని గతంలో ఎమ్మెల్యే నాగరాజు అగ్రహం వ్యక్తం చేసినప్పటికి వైద్యులు తమ తీరును మార్చుకోవడం లేదని ఇప్పటికైన వైద్యులు 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివ శంకర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన



## - నిరసన తెలిపిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 24సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట నియోజకవర్గం, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలపైన,తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ని అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని,నిర్మల్ లో కారులో ప్రయాణిస్తున్న ఒక హిందూ కుటుంబం పై దాడి చెయ్యడాన్ని నిరసిస్తూ నర్సంపేట వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి నాయకులు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిన్న జరిగిన దాడులు -ఒకవైపు ఏకంగా ఎమ్మెల్యేలపైనే దాడులు జరుగుతుంటే.. మరోవైపు సామాన్యులపై నిత్యం దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ముఖ్యంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఈ విధంగా



నిర్బంధించడం అనేది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం -రాష్ట్రంలో కనీసం పూర్తిస్థాయి హోంమంత్రిని సైతం నియమించకుండా.. శాంతిభద్రతను పూర్తిగా గాలికి వదిలేసి, సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ఏమాత్రం పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరిని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జూలూరు మనీష్ గౌడ్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులుగడ్డం ఆంజనేయులు, అబోతు రాజు,బాల్నే జగన్, కుంభం కోమల్ రెడ్డి, జుర్రు రాజు, కట్కూరి దామోదర్,పొదిల్లా రామచందర్ దుగ్యాల సమ్మయ్య, శివాంజన్ సింగ్,పంజాల శ్రీరామ్, ముత్యల శ్రీనివాస్,, జరుపుల వీరన్న,వసంత కుమారి చేను నరేష్, అచ్చ దయాకర్, సామల ప్రవీణ్, కీసరి సాంబారాజు, వసంత,గంధం రాజు, ఊరటి శ్రీకాంత్,అన్వేష్, తప్పేట్ల సతీష్,ఆరెపల్లి నర్సయ్య నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న వివిధ పదాధికారులు, మరియు సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

## - పేదల పొట్ట కొడుతున్న నరేంద్ర మోడీ

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి-ఉద్గుల లింగన్న




దంతాలపల్లి,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనులను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి లింగన్న మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో ఉపాధి హామీ కార్మికులకు కనీస వసతులు లేవని గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పని ప్రదేశంలో టెంటు,మెడికల్ కిట్, తాగునీరు కార్మికులకు తట్టలు,పారలు,గడ్డపారలు ఇవ్వాల్సినటువంటి ప్రాథమిక సౌకర్యాలను వెంటనే కల్పించాలని, కార్మికులకు వారానికి వారంగా కూలీ డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.600 చెల్లించాలని, కొలతలతో సంబంధం లేకుండా సరైన కూలీ పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.పని చేసిన ఉపాధి హామీ కార్మికులకు డబ్బులు పెండింగ్‌లో ఉండటం తీవ్ర అన్యాయమని పేర్కొంటూ, పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో చేస్తున్న సవరణలు కూలీలకు నష్టం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో అమలవుతున్న ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో యథావిధిగా కొనసాగించాలని, కూలీలకు నష్టం చేసే మార్పులను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో కార్మికులు, ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ ఉడుగుల అనిల్,14 వ వార్డు మెంబర్ బీసు వెంకటమ్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి కోడుపుగంటి వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ఇన్‌చార్జ్ మహంకాళి వెంకన్నతో పాటు ఉపాధి హామీ కార్మికులు వెంకటరెడ్డి, తీగల నరసయ్య, గుర్రం వెంకన్న, ధర్మారపు నరసయ్య, మూరగుండ్ల మోహనం, ఆలియమ్మ, సుశీలమ్మ, ఏసమ్మ, శిలుసాని రాములు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి

### - ప్రిన్సిపాల్ కె.ఉమారాణి



మరిపెడ,ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్(సూర్య):పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమారాణి అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలుర డిగ్రీ కళాశాల మరిపెడ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆనేపురం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిబిరం నిర్వహిస్తున్న గ్రామ పరిసర ప్రాంతాల్లో,రహదారి ఇరువైపులా,పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వివిధ రకాల నీడనిచ్చే,ఫలదాయకమైన మొక్కలను నాటారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వయంగా గుంతలు తవ్వి మొక్కలు నాటడం ద్వారా శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.ఉమారాణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రచేతన్ లు మాట్లాడుతూ చెట్లు ప్రకృతికి ఊపిరి అని, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలకు వృక్ష సంరక్షణే శాశ్వత పరిష్కారమని తెలిపారు.ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని కాపాడుకోవడం కూడా ముఖ్యమని, వనమహోత్సవాన్ని ఒక రోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు.ఇంటి ఇంటికి తిరిగి గ్రామ మరుగుదొడ్ల సర్వే నిర్వహించారు.బహిరంగ మల మూత్ర విసర్జన చేయకూడదని,ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంధ్య,డా.వి.సరిత, స్వప్నకుమారి, లక్ష్మీ ప్రసన్న,యాకుబ్, రత్నమాల,సునీత,దీపిక, పంచాయతీ కార్యదర్శి గుగులోత్ రామోజీ,సర్పంచ్ వసుమతి యాకన్న,వార్డు సభ్యులు,హెడ్ మాస్టర్ నిజాం పాషా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శుద్ధమైన తాగునీరు సరఫరా చేయాలి

### - జంపాల విశ్వ న్యాయవాది



గార్ల, 24 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలో మొన్న,నిన్న (సోమ, మంగళవారాల్లో).. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు పాకూరు (ఆకు పచ్చని) అపరిశుభ్రమైన తాగు నీరు సరఫరా చేయడం సరైంది కాదని, స్వచ్ఛమైన తాగు నీరందించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది జంపాల విశ్వ అన్నారు. మంగళవారం స్థానికవిలేకరులతో ఆయన మాట్లాడుతూ..గత ఎంతో కాలంగా గార్ల పాకాల ఏటి నీరు మండల కేంద్రంలోని అన్ని ప్రాంతాలకు తాగు నీరు సరఫరా చేసేవారని, పైపు లైన్ పగిలి పోవడంతో జీవంజిపల్లి, పొన్నగంటి గండి ప్రాంతాలకు ఒక సంవత్సర కాలంగా తాగు నీరు సరఫరా నిలిచిపోయిందని, మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా పాకురుతో కూడిన మురికి నీటిని సరఫరా చేస్తున్నారని, అట్టి నీరు కనీసం వాడుకోవడానికి కూడా పనికిరావు అన్నారు. ఇప్పటికైనా.. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సరించి, స్పందించి మిషన్ భగీరథ నల్లాల ద్వారా నేటి నుంచైనా..కలుషితం లేని స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని ఆయన కోరారు.



# కులవివక్ష దాడిలో పసికందు మృతి

**- దోషులను వెంటనే అరెస్టు చేయాలి**

**- బీసీ జేఏసీ జనగాం జిల్లా చైర్మన్ సేవెల్లి సంపత్ డిమాండ్**



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కుమ్మేర మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న కులవివక్ష దాడిలో రజక కులానికి చెందిన రెండు నెలల పసికందు మృతి చెందడం అత్యంత దారుణమని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ సేవెల్లి సంపత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన మానవత్వాన్ని కలచివేసే అమానుష చర్య అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులు, బీసీలు,వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులు ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. కుల అహంకారంతో జరుగుతున్న ఇటువంటి దాడులను కట్టడి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ ఘటనపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు : ఘటనకు బాధ్యులైన దోషులను వెంటనే అరెస్టు చేయాలి. వేగవంతమైన విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలి. మృత శిశువు కుటుంబానికి భారీ పరిహారం ప్రకటించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే బహుజన సమాజం ఐక్యంగా పోరాటానికి దిగుతుందని బీసీ జేఏసీ జనగాం జిల్లా చైర్మన్ సేవెల్లి సంపత్ హెచ్చరించారు.

# గ్రామస్తుల సహాయ సహకారాలు ఉంటే ఉచిత సోలార్

**- ఆత్మకూరు సోలార్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన పీజీ ఎంపీటీసీఎల్ సిఎండి కె వరుణ్ రెడ్డి**



ఆత్మకూరు ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన జరిగిన ఇంటింటికి ఉచితంగా సోలార్ ప్యానల్ అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీఎల్ సిఎండి కె వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామం హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించా మన్నారు. ఇందులో భాగంగా 721 గృహ సముదాయాలకు రెండు కిలో వాట్ చొప్పున 468 వ్యవసాయ కలక్షన్లకి 7.5 కిలోమీటర్ చొప్పున టీజీ రెడ్ కో వారి సహకారంతో సుమారు 48 కోట్ల రూపాయలతో 100% సబ్సిడీతో పూర్తి ఉచితంగా సోలార్ ప్యానల్ అందించడం జరుగుతుంది అన్నారు దీనికి గ్రామ ప్రజలందరికీ సహాయ సహకారములు అవసరమని తెలియజేస్తూ నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు మరియు విద్యుత్ లైన్ల ఏర్పాటు కూడా జరుగుతుందని దానికి కూడా గ్రామ ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది.. అదేవిధంగా ఈ సోలార్ ప్యానల్ ల వల్ల పర్యావరణ ఎటువంటి హాని జరగకుండా విద్యుత్ ఉత్పత్తి జరగడంతో పాటు, మీరు ఉత్పత్తి చేసిన కరెంట్ కి కూడా డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఈ యొక్క సదా అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో, హనుమకొండ సూపరెండెంట్ ఇంజనీర్ మధుసూదన్, సిఎండి ఆఫీసు డీఈ టెక్నికల్ భాస్కరా చారి,హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దేవేందర్ మరియు రెడ్కో జిఎం మహేందర్ రెడ్డి, ఆత్మకూరు ఏఈ టి. వెంకటేశ్వర్లు..దామెర,పరకాల ఏఈలు రమేష్, రాజు సబ్ ఇంజనీర్లు చొక్కారావు, రాహుల్.. విద్యుత్ సిబ్బంది దామోదర్,రవి రాజేందర్, సంపత్, వరుణ్, రాజు, కిరణ్ మరియు గ్రామ ఉపసర్పంచ్ భాషబోయిన పైడి, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఓపెన్ ఫోరం జరుగు తేది నిర్ణయిస్తాం

**- ఎంపిడిఓ మంగమ్మ**



గార్ల, 24 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 2025 వరకు నిర్వహించిన పనుల పై జరుప తల పెట్టిన ఓపెన్ ఫోరం (ప్రజా వేదిక, సామాజిక తనిఖీ) తేది నిర్ణయిస్తామని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మంద మంగమ్మ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి రెండు దఫాలుగా వాయిదా పడిందని ఆమె గుర్తు చేశారు. ఉపాధి పనులకు సంబందించిన సెంట్రల్ టీమ్ తో మన డి ఆర్ డి ఎ-పిడి ల ఆధ్వర్యంలో జిల్లాలో ముమ్మరంగా తనిఖీ లు నిర్వహిస్తున్నారని, అట్టి బృందం ఆదేశాల మేరకు గార్లలో ఎప్పుడు నిర్వహించాలో.. వారి ఆదేశాల అనుసరంగా తేది ని నిర్ణయిస్తూ..ఒక రోజు ముందుగానే పత్రిక ముఖంగా తెలియజేస్తామని ఆమె తెలిపారు.

## గౌరవ డాక్టరేట్ అందుకోబోతున్న కేరళ తంత్రిక ఆచార్యుడు బ్రహ్మ శ్రీ కుసుమ ప్రదీప్ కుమార్

**- తంత్రిక విధాన్ జ్యోతిష్య, దివ్య శాస్త్ర సేవలకు అంతర్జాతీయ గుర్తింపు**



Asia International Culture Research University

ASIA INTERNATIONAL CULTURAL ACADEMY


DATE : 14.02.2026

Subject : Conferring Letter - Honorary Doctorate Award

Award of Honor's

We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of Asia International Culture Academy (Asia International Culture Research University) after scrutinizing your profile and application, we have decided to felicitate you with Honorary Doctorate Award in the category of TANTRIKA VIDHAN ASTROLOGY & DIVINITY on the occasion of Academy (This program details will be informed shortly) at 28.02.2026. Honor wishing you

All The best



కొత్తగూడ ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్ (సూర్య) తంత్రిక విద్యా, జ్యోతిష్య మరియు ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ భక్తుల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్న కేరళ తంత్రిక ఆచార్యన్ బ్రహ్మ శ్రీ కుసుమ ప్రదీప్ కుమార్ తంత్రి గారు గౌరవ డాక్టరేట్ అందుకోబోతున్నారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ అయిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో తంత్రిక విధాన్ ఆస్ట్రాలజీ, డివినిటీ విభాగంలో ఈ గౌరవ పురస్కారం ప్రదానం చేయనున్నారు. తంత్రి గారి దీర్ఘకాలిక ఆధ్యాత్మిక సేవలు, తంత్ర శాస్త్ర ప్రచారం, జ్యోతిష్య మార్గదర్శకతలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం అకాడమీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక లేఖలో వెల్లడించింది. ఫిబ్రవరి 28, 2026న హోసూర్‌లో నిర్వహించనున్న ప్రత్యేక వేడుకలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. ఆధ్యాత్మిక రంగంలో ఆయన కృషి సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని, ఈ గౌరవం తంత్రి గారి సేవలకు తగిన గుర్తింపేనని అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన

**- జెడ్పీ సిఈఓ పురుషోత్తం**



దంతాలపల్లి,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య):ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణ పనులు మొదలు పెట్టని లబ్ధిదారులతో మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో విజయ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ పురుషోత్తం పాల్గొని మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబిదారులు నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్సిలో గుర్తించాలి

## - ఈనెల 25న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా
## - ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన మండల పంచాయతీ ఉద్యోగులు



బచ్చన్నపేట ఫిబ్రవరి 24మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి పనులు చేస్తున్న వివిధ కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగులు అందర్నీ రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బచ్చన్నపేట ఎంపీడీవో మమతా భాయ్ కి ధర్నా కి సంబంధించి వినతి పత్రం అందించారు. సమస్యల పరిష్కారంలో భాగంగా ఈనెల 25న జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా కు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి లాభాలని సంఘం నేతలు కోరారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరిని రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకొని నెలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో 51 రద్దు పరచి, మల్టీ పర్పస్ విధానము తొలగించాలని అన్నారు. గతంలో ఎవరి హోదాలో వారు పని చేశారో, అదేవిధంగా పనిచేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది జనవరి నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా అందరికీ వేతనాలు చెల్లిస్తామని చెప్పిన, ఆహారం ఇప్పటివరకు నెరవేర్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఆన్లైన్లో నమోదు కాని ఉద్యోగస్తులు ఎంతోమంది ఉన్నారని,, వారికి నేటికి కనీస వేతనాలు అందడం లేదని అన్నారు. వెంటనే ఆన్లైన్లో విధులు నిర్వహిస్తున్న అందర్నీ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన పాలకవర్గం, సర్పంచులు పలు గ్రామాల్లో సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణ వస్తుందని అన్నారు. పలు గ్రామాల్లో అకారణంగా సిబ్బందిని తొలగిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే పనిచేస్తున్న సిబ్బందిని ఎవరిని తొలగించకుండా ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉద్యోగులకు ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ ద్వారా వేతనాలు అందించి, అందర్నీ పర్మినెంట్ చేయాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారోబార్లు కాళ్ల ప్రభాకర్, కొమరెల్లి శ్రీనివాస్, గొల్లపల్లి బాబు గౌడ్, ముక్క నాగయ్య, వనం చంద్రశేఖర్, గుజ్జుక శ్రీనివాస్, కొరివి శ్రీనివాస్, కొండ లలిత , శ్యామల, టేకులపల్లి రాజు, సిబ్బంది దయాకర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సర్పంచ్. పంచాయతీ కార్యదర్శిలకు ఉద్యోగులు వినతి పత్రాలు అందించారు..

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

## - అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ మరియు ప్రజా ప్రతినిధులు
## - పదవ తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు
## - నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామస్తుల సంక్షేమం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యా ప్రమాణాలను, మధ్యాహ్న భోజన సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. తొలుత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్, చిన్నారి పిల్లల ఆరోగ్యం మరియు వారి ఎదుగుదలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రేపటి పౌరులైన చిన్నారులకు అంగన్వాడీ స్థాయి నుండే పటిష్టమైన పునాది పడాలి. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని నాణ్యంగా అందించాలి. వారిని ఆరోగ్యవంతులుగా, శక్తివంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా, ఆటపాటలతో కూడిన నాణ్యమైన ముందస్తు విద్యను అందించాలి" అని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించిన సర్పంచ్, వంట గది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూనే, వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ముఖ్యంగా, ప్రస్తుత విద్యాసంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో నెల్లుట్ల ప్రభుత్వ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజు, నాయకులు కొత్తకొండ గంగాధర్, జిగురు ఉపేందర్, భాస్కర్ మరియు పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రం స్టేషన్ హై స్కూల్లో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్



కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించా రు.ఇందులో భాగంగా హర్యానా రాష్ట్రంకు చెందిన సాంస్కృతిక సాంప్రదాయాలను మన రాష్ట్రానికి పరిచయం చేస్తూ కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సంస్కృతి సాంప్రదాయాలు పరిచయం చేయాలని ఈ కార్యక్రమం తీసుకున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా మన రాష్ట్రం కు హరియాన రాష్ట్రం కేటాయించడం జరిగిందని,మంగళవారం హర్యానా రాష్ట్రం యొక్క సంస్కృతి సాంప్రదా యాలు వంటలు అభిరుచులు వ్యవసాయ పద్ధతులు వివిధ రకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆటపాటలతో పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లా డుతూ.. ప్రతి విద్యార్థి దేశంలోని ప్రతి రాష్ట్రం యొక్క సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్,నరసింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్,శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, సురేష్, జై చందర్, మద్రాసింగ్,లక్ష్మీకుమారి, శ్రీవిద్య,నాగయ్య,జ్యోతి, రాజేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# కేసముద్రం లయన్స్ క్లబ్ సేవలకు గుర్తింపు




కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్లో సోమవారం రాత్రి నిర్వహించిన లయన్స్ క్లబ్ రీజినల్ దామెర సేవా సమ్మేళనం కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ కు ఎనిమిది అవార్డులు లభించినట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన శాశ్వత ప్రాజెక్టులు, రక్తదాన కార్యక్రమాలు, కంటి ఆపరేషన్లు, విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందుకున్నామని తెలిపారు. క్లబ్కు ఈ ఘనత సాధించేందుకు సహకరించిన క్లబ్ సభ్యులు, క్లబ్ పెద్దలంద రికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ పాస్ట్ జడ్సీలు చిర్ర యకాంతం గౌడ్,యర్నం శ్రీరాములు, చార్టర్ ప్రెసిడెంట్ కే. చంద్రశేఖర్,జడ్సీ ఎం. వెంకటరెడ్డి, బెజ్జం ప్రేమ్ కుమార్, శామకూరి నర్సయ్య, లక్కాకుల సత్యనారాయణ, మలిశెట్టి శోభన్,గంజి వీరేందర్ రెడ్డి,దాసరి అశోక్, మారం సమ్మిరెడ్డి, మడిపెద్ది వెంకటేష్, బొల్లు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు

## - అర్హులైన రైతులు సద్వినియం చేసుకోగలరు
## - బచ్చన్నపేట మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి



బచ్చన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య ) జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి, మాట్లాడుతూ, రైతులకు,వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలో ట్రాక్టర్ యంత్ర పరికరాలు అందించబడుతున్నాయి.అని ఎస్సీ ఎస్టీ చిన్నా సన్న కారు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీతో, జనరల్ మరియు పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీతో అందించబడు తున్నాయి అని బచ్చన్నపేటమండలానికి 100 బ్యాటరీస్ ప్రేయర్ 38 పెట్రోల్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్ బ్రష్ కట్టర్స్ పవర్ విడర్స్ అందుబాటులో ఉన్నాయి.ఆసక్తి గల రైతులు వారి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని మిగతా వివరాల కొరకు సంప్రదించగలరుఅని అన్నారు.

# హైకోర్టు తీర్పు పట్ల తెలంగాణ ఉద్యమకారుల హర్షం



కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఉద్యమ కారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం కేసముద్రం పట్టణంలోని అమర వీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశమై హైకోర్టు తీర్పు ఉద్యమకారులకు అనుకూలంగా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధివిధానాలు ప్రకటించి, సంబంధిత జి.వో. విడుదల చేయాలని, వీటితో పాటు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు,మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూనాయక్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, భట్టు శ్రీనివాస్, శివారపు శ్రీధర్, గంధసిరి సోమన్న, వంగాల అశోక్, పింగిళి శ్రీనివాస్, జనిగల కొమురెల్లి,బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, చుంచు సూరయ్య, కీర్తి సమ్మయ్య, మాందాటి ఆంజనేయులు, గాండ్ల మలేంద్రం పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని మహా జాతరగా నిర్వహిస్తాం ఎమ్మెల్యే

- జాతి చరిత్రను భావితరాలకు అందించాలని పిలుపు
- సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మురళి నాయక్





మహబూబాబాద్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో సమ్మక్క సారక్క జాతరను ఎలాంటి వైభవంగా నిర్వహిస్తామో, అదే తరహాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కూడా మహా జాతరగా నిర్వహిస్తామని తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజ ఆరాధ్య దైవమని, అహింసా సిద్ధాంతాన్ని బోధిస్తూ మత్తు, ధూమపానం వంటి దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉండాలని ఉపదేశించారని పేర్కొన్నారు. బంజారా జాతి పరువు ప్రతిష్టలను కాపాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడిగా ఆయనను కొనియాడారు.అనంతారం ప్రాంతంలో ఉన్న సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బంజారా సమాజం ఐక్యంగా ఉండాలని, తమ జాతి గౌరవాన్ని భావితరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి జి. దేశీరాం నాయక్, ఉత్సవాల ప్రత్యేక అధికారి జి. మరియన్న, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ యంత్రాలపై రాయితీ మరియు ఫార్మర్ రిజిస్ట్రీ గడువుపై మండల వ్యవసాయ అధికారి ప్రకటన



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండలంలోని రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బుర్ర మమత ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ మరియు ఫార్మర్ రిజిస్ట్రీకి సంబంధించి ఈ క్రింది వివరాలను వెల్లడించారు:రాయితీపై వ్యవసాయ పరికరాలు:వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వివిధ రకాల పనిముట్లు రాయితీపై అందించబడతాయి. ఆసక్తి గల రైతులు తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలి.కావలసిన పత్రాలు: దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో,దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 26, 2026.మండలంలో ఇప్పటివరకు కేవలం 55 శాతం మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకున్నారని, మిగిలిన వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేని యెడల కేంద్ర ప్రభుత్వం నుండి అందే సబ్సిడీలు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నమోదు విధానం: రైతులు తమ ఏఈఓ వద్ద గానీ లేదా సమీప మీసేవ కేంద్రంలో గానీ రిజిస్టర్ చేసుకోవచ్చు.నమోదుకు చివరి తేదీ: ఫిబ్రవరి 28, 2026.మండల రైతులు ఈ అవకాశాన్ని గమనించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.

# సేవ్ పునర్విక ఆ చిన్నారిని కాపాడుదాం

**– సామాజిక విద్యావేత్త సేను రాజేష్**







దంతాలపల్లి,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): కర్నూలు జిల్లాకు చెందిన చిన్నారి పునర్విక అరుదైన వ్యాధితో పోరాడుతుందని, ఆమె ప్రాణాలు దక్కాలంటే రు.16 కోట్ల విలువైన ఇంజక్షన్ అత్యవసరం ఉన్నందున మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్,బండి రాము ఆధ్వర్యంలో సేవ్ పునర్విక.. ఆ చిన్నారిని కాపాడుదాం అనే నినాదంతో మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునర్విక చిన్నారి అరుదైన వ్యాధితో బాధపడుతున్నందున మానవతా దృక్పథంతో సామాన్య ప్రజల చొరవతో కొంత విరాళం సమకూర్చడం గొప్ప విషయమని, మిగిలిన సాయం కోసం ప్రభుత్వాలు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్,కృష్ణాకర్,జీవన్,రాములు, శ్రీను,గ్రామ యువత పాల్గొన్నారు.

# ఆశాల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- ఆశాలపై రాజకీయ వేధింపుల అరికట్టాలి
- బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్ : ఆశా కార్యకర్తలకు పెండింగ్ లో ఉన్న పారితోష్కాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (బి ఆర్టీయు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇచ్చే కొద్దిపాటి పారితోషకాలకు కూడా సమయానికి రాకపోవడం వల్ల ఆశా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోంచి వస్తే ఒకటవ తారీఖునే వేతనాలు ఇస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఆచరణలో అలా లేదని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఆశలకు రావాల్సిన లెప్రసి, పల్స్ పోలియో డబ్బులు కూడా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని కొద్దిమంది అధికారులు రాజకీయ ఒత్తిడి లకు గురై ఆశాలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఏ ఒక్క ఆశ అధైర్య పడకుండా ఉండాలని ఆశలందరికి యూనియన్ అండగా ఉంటుందని ఒత్తిడిలకు గురై అధికారులు ఆశాల పైన ఏమైనా చర్యలు తీసుకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత నాయకులు రూపావతి పాల్గొన్నారు

# పసికందును హత్య చేసిన అగ్రకుల దురహంకారులను శిక్షించాలి

- కుమ్మెర గ్రామ ఘటన పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రజా సంఘాల నిరసనలో సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజు సాంబయ్య



పాలకుర్తి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ యావత్ సమాజం తలదిచుకునేలా నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన కుటుంబం దైవ దర్శనానికి వెళ్ళితే టికెట్ లేదనే నెపంతో ఆ కుటుంబం పైన దాడి చేసి నెలల పసి కందు మరణానికి కారణమైన అగ్రకుల దూరహంకురులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని సీపీఐ ఎం ఏల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కొమ్మెర ఘటనకు నిరసనగా కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబయ్య మాట్లాడుతూ దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబ యజమాని గణేష్ అతని బంధువులతో పాటు ఆడవాళ్లను కూడా విచక్షణ లేకుండా బూతులు తిట్టి గదిలో వేసి బంధించి అత్యంత పాషవికంగా దాడి చేయడం అనాగరిక చర్యలకు పాల్పడిన దుండగులు నెలల పాపను కాళ్లపై వేసిన కనికరించకుండా నెలల పాపను అత్యంత పాశ వికంగా కాళ్లతో తన్ని ఆ పసిపాప మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అగ్రకుల దృహంకారులను తక్షణమే శిక్షించి అరెస్టు చేసి శిక్షించాలని సాంబయ్య డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ లో రెడ్డిలంతా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయానా బంధువులు అవటం మూలంగానే పోలీసులు అరెస్టు చేయడానికి జంకుతున్నారన్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరుగుతున్న వేళ నిందితులు ఎంతటి వారైనా ప్రజాస్వామ్యం ముందు అందరూ సమానమే అన్న వాదనకు కట్టుబడి నిందితులను అరెస్టు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అత్యంత కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు రజక సంఘం రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ సభ్య సమాజానికి తల్లిలాంటి సేవలు అందిస్తున్న రజక కులానికి దేవాలయంలో కూడా రక్షణ కరువైందని దేవాలయం సాక్షిగా రజకుల మీద దాడి చేసిన నిందితులను శిక్షించకపోతే మహిళ బట్టల్ని షాప్ చేయడమే కాదు మహిళలు పట్టి ఉన్న మనుషులను సాఫ్ట్ చేయడానికి కూడా వెనకాడ బొమ్మని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ ఎమ్మెల్యే వరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతు రజిత మాట్లాడుతూ ఒకపక్క దేశంలో హిందూ మతానికి ప్రమాదం జరిగిందనే భ్రమలు కల్పిస్తున్న హిందుత్వ వాదులంతా హిందూ రజక కుటుంబం పై దాడి జరిగి పసికంతో మరణిస్తే హిందుత్వవాదులంతా ఎక్కడ భజన చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిందితులను శిక్షించాలని ఎస్సై లింగారెడ్డి కి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు రాములు నాయక్ సంఘీ వెంకన్న. ఎమ్మార్పీఎస్ నాయకులు జలగం నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య. సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు. అనుముల అంజిరావు. చిట్యాల సమ్మయ్య. పొలాస సోమయ్య. పొన్న యాకయ్య. ఏడవెల్లి దండయ్య. మార్కొండయ్య. సీపీఐ ఎం ఏల్ నాయకులు జీడీ సోమయ్య. మహంకాళి శ్రీనివాస్. కొనకటి కళింగరాజు. పెద్ది రాహుల్. పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– ఈసంపల్లి సైదులు



నెల్లికుదురు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసేస్కావెంజర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలనిరాష్ట్ర నాయకులు ఈసంపల్లి సైదులు అన్నారు. మంగళవారం హైదరాబాదులో ప్రజావాణి లో తమ సమస్యలు విన్నవించడానికి వచ్చిన స్కావెంజర్లని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు ఇసంపేల్లి సైదులుచరవాణిలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లకు కనీస వేతనం అమలు చేయాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల గుర్తించాలని ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని తమ ఎకౌంట్లో జమ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో నమ్ముకుని కుటుంబ పోషణకు పెరుగుతున్న ధరలతోకుటుంబభారం అయిపోతుందని తక్షణమే స్పందించిస్కావెంజర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోనె వెంకటేశ్వర్లు, మంజుల, ప్రకాష్, ఐలమ్మ, సుగుణ, సురేష్,ముత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు 'పంచాయతీ' పాఠాలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్, సాయినగర్ రైతు వేదికల్లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. పంచాయతీ రాజ్ చట్టం--2018పై ప్రజా ప్రతినిధులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. గ్రామ పాలనలో పారదర్శకత, సభ్యుల బాధ్యతలు, విధులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధానాలపై ఐదు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# 250 మంది భక్తులతో హనుమాన్ చాలీసా పారాయణం





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ ): జనగామ భక్తబృందం ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి 11 హనుమాన్ దేవాలయాలలో 11 మంగళవారాలు చొప్పున 11 సార్లు మొత్తం 11116 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి నేడు జనగామ పట్టణంలోని వెంకన్న కుంటలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉద్యాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో నిర్వాహకులు మాదారపు కల్పన-సత్యనారాయణ మరియు పజ్జూరి శారద-లక్ష్మీనరసయ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 250 మంది భక్తులు హాజరై సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. తదనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదం అందజేయడం జరిగింది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పట్టణంలోని మహిళలంతా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులు అందరికీ దన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

## - 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24మేజర్ న్యూస్ ): జనగామ మున్సిపల్ లో పనిచేస్తున్న శానిటేషన్ డ్రైవర్స్ ఇతర కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ లో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కార గొంతుక అవుతానని మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి అన్నారు. మంగళవారం రోజున మున్సిపల్ కార్మికులు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి లకు మున్సిపల్ సిబ్బంది శాలువాతో సత్కరించారు. వారి సమస్యలను కౌన్సిలర్ జ్యోతికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ జనగామ పట్టణం శివారు ప్రాంతాలు రోజురోజుకు విస్తరిస్తుంది జనాభా పెరుగుతుంది. పెరిగిన జనాభా కనుగుణంగా మున్సిపల్ కార్మికులను పెంచాల్సి ఉండగా పెంచకపోవడంతో తీవ్రమైన పరిశుద్ధ సమస్య తలెత్తుతుందని అన్నారు. మున్సిపల్ సిబ్బందిని పెంచడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని ఇప్పటికైనా శానిటేషన్ ఇతర ఇతర సిబ్బందిని పెంచి మెరుగైన పౌర సేవలు పట్టణ ప్రజానీకానికి అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికులు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీస వేతనం ఉద్యోగ భద్రత పని ప్రదేశాలలో మహిళలకు సామాజిక భద్రత వంటి సౌకర్యాల అమలు కోసం మున్సిపల్ లో కృషి చేస్తానని వారు మున్సిపల్ కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మున్సిపల్ యూనియన్ నాయకులు పెద్ద గళ్ళ సుధాకర్ మసి రాజు బోట్ల నాగరాజు ఎల్లేష్ కృష్ణ తిరుమల లక్ష్మణ్ రాజు రవి దేవేంద్ర, లక్ష్మి, పాల్గొన్నారు

# గ్రామ ప్రజల త్రాగునీటి సౌకర్యార్థం వాటర్ ప్లాంట్ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న ఏల సుందర్

## - మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ పూర్తి బాధ్యత నాదే
## - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్



దేవరుప్పుల ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజల సౌకర్యార్థం రక్షిత తాగునీటికై మినరల్ వాటర్ ప్లాంట్ ను గతంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసినదే. ప్రస్తుతం ఆ మినరల్ వాటర్ ప్లాంట్ పూర్తి బాధ్యత నిర్వహణ చేపడుతున్నట్లు మంగళవారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల తాగునీటి సౌలభ్యం కోసం మినరల్ వాటర్ ప్లాంట్ రోజువారి నిర్వహణ, నాణ్యత పరీక్షలు, యంత్రాల నిర్వహణ, పవర్ సప్లై, పర్యవేక్షణ, ప్లాంట్ శుభ్రత వంటి పూర్తి బాధ్యతలను సొంత ఖర్చులతో చేపట్టి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహిస్తానని ఫిల్టర్ యంత్రాలు మార్చి నూతన పద్ధతిలో సామర్థ్యం పెంచి వాటర్ ప్లాంట్ నిర్వహణకు కృషి చేస్తానని ఏల సుందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# నేటి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు

## - గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రు

దేవరుప్పుల ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): నేడు జిల్లా కేంద్రంలో జరిగే గ్రామపంచాయతీ వర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద జరిగే దర్నాను విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రు పిలుపునిచ్చారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రంను సూపరింటెండెంట్ పుష్పలతకు అందజేశారు. ఈ సందర్భంగా బస్వ రామచంద్రు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన వెట్టి చాకిరికి తగిన ఫలితం లేదని,తమ డిమాండ్లను పరిష్కరించాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు జరిగే దర్నాలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకన్న, పద్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.



# పసికందును హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగాశిక్షించాలి

## - కుమ్మెర గ్రామ ఘటన పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
## - మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి ఆసిఫ్



కొడకండ్ల,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి అగ్రకుల అహంకారంతో బీసీ దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందుమరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు నమోదు చేయాలిరాష్ట్రంలో కుల దురంకార హత్యలు జరగకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల పై భౌతిక దాడులు భవిష్యత్తులో జరగకుండా నివారించాలంటే కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించాలి బాధిత కుటుంబమైన గణేష్, చంద్రకళ లకు ప్రభుత్వపరంగా పది లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలికుమ్మెర కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరినీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలి బాధితుల కుటుంబానికి న్యాయం చేయాలిబీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగామా బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందిఅని అన్నారు

# మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు



గూడూరు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్( సూర్య ): మండలంలోని మండలం సాంబయ్యపల్లే గ్రామానికి చెందిన చల్లా బాలకృష్ణ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా తన ఒకే పాఠశాలలో 2004-2005 సంవత్సరం లో పదవతరగతి వరకు కలిసి చదువుకున్న తోటి స్నేహితులు ఆర్థిక సాయం గా బాలకృష్ణ కుటుంబ సభ్యులకు మంగళవారం రోజున విరాళంగా అందించారు. తోటి మిత్రులు ఏకమై స్నేహితుడి కుటుంబ సభ్యులకు అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. తోటి మిత్రుడి కుటుంబానికి మిత్ర బృందమంతా ఇప్పటికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మిత్రులు ఏకమై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదురు రాజ్ కుమార్, నీల రమేష్ పోతరాజు మల్లేష్, బూరుగు సంతోష్ కుమార్, ఈసం సాంబయ్య, అమితాబచ్చన్, బొద్దుల హరిప్రసాద్, కత్తి మంజుల, పూజారి శ్రవణ్ కుమార్,తోటీ మీత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి మల్లన్న స్వామి ఆలయంలో నీలారపు శ్రీపాల్ యాదవ్ కు సన్మానం



దేవరుప్పుల ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): జగద్గిరిగుట్టలోని దేవత మూర్తి ఎల్లమ్మ తల్లి మల్లన్న స్వామి ఉత్సవాలకు దేవాలయ కమిటీ చైర్మన్ గండి రాజు యాదవ్ ఆహ్వానం మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన భార్గవి గార్డెన్స్ ఇండస్ట్రీస్ అధినేత నీలారపు శ్రీపాల్ యాదవ్ మంగళవారం దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించగా దేవాలయ కమిటీ సభ్యులు స్వామివార్ల ప్రసాదాలు అందజేశారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీపాల్ యాదవ్ ను దేవాలయ కమిటీ తరుపున కార్పొరేటర్ శేషగిరి యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిజెపి శేఖర్ యాదవ్ దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలారపు సత్యపాల్ యాదవ్ నాగరాజు యాదవ్ విక్కీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పంట దిగుబడికి, భూసార పరిరక్షణకు మట్టి పరీక్షలు తప్పనిసరి

- ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు
- ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మట్టి పరీక్షలపై అవగాహన కార్యక్రమం




నెల్లికుదురు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్( సూర్య) పంట దిగుబడికి భూసార పరిరక్షణకు మట్టి పరీక్షలు తప్పనిసరి అని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఈరోజు 8వ మరియు 9వ తరగతుల విద్యార్థులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణ విధానంపై మండల వ్యవసాయ శాఖ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏ డి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పంటల దిగుబడి పెంపుకు,నేల ఆరోగ్యం పరిరక్షణకు మట్టి పరీక్షలు ఎంతో కీలకమని తెలిపారు. సరైన విధానంలో మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయడం ద్వారా రైతులు అవసరమైన పోషకాల వివరాలు తెలుసుకుని సమతుల్య ఎరువుల వినియోగం చేయవచ్చని వివరించారు. విద్యార్థులకు ప్రయోగికంగా మట్టి నమూనాల సేకరణ విధానాన్ని చూపించి,విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి పెంచడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి వల్లమాల ప్రవీణ్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు, సైన్స్ టీచర్లు బానోతు లక్ష్మణ్ సింగ్,జ్యోతి,కవిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత పోరాటాలే ఏకైక మార్గం

- యంసిపిఐ ( యు) ఐక్యత యూనిటి జాతీయ కన్వెన్షన్ పిలుపు.
- జాతీయ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ ఏకగ్రీవ ఎన్నిక




నల్లబెల్లి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య, వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ ఫలితాలు నేడున్న దేశ పరిస్థితుల్లో ఏ మాత్రం ప్రోత్సాహ కరంగా లేవని. స్వంత బలం తో పార్లమెంటు రంగంలో కానీ పారలమెంటేతర రంగం లో కానీ కమ్యూనిస్టు నిలబడలేని పరిస్థితులు ఆత్మావలోకనం చేసుకోవాలి అని, యంసిపిఐ(యు) 2018 నుంచి వివిధ భిన్నాభిప్రాయాలు కలిగి రెండు కేంద్ర కమిటీ లు గా పని చేసిన విధానాన్ని గత సంవత్సరం నుంచి చర్చలు ద్వారా 2026 ఫిబ్రవరి 23 ,24 తేదీలలో ఐక్యం కావడానికి జాతీయ యూనిట్ కన్వెన్షన్ కామ్రేడ్లు కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, మర్రెడ్డి వెంకటరెడ్డి,గాదగోని రవి, ప్రేమ్ సింగ్ భంగ్ ల అధ్యక్షతన షహీద్ భగత్ సింగ్ నగర్ జోద్ పూర్, రాజస్తాన్ లో విజయవంతంగా జరిగింది.దేశ వ్యాప్తంగా తమిళనాడు,కేరళ, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ , బీహార్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్తాన్, చండీగఢ్, ఆంద్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 220 మంది ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కన్వెన్షన్ రెండు కేంద్ర కమిటీ లను ఒకే కేంద్ర కమిటీ గా ఎంపిక చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన కేంద్ర కమిటీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



# మళ్లీ తెరపైకి జనగామ ప్రెస్టన్ భూముల వివాదం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ ): జనగామ జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ భవన్‌లో సాన్ మరియా స్కూల్ యజమాని జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రెస్టన్ భూములపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని, ఈ విషయంలో సుప్రీం కోర్టు తమకు స్పష్టమైన అధికారం ఇచ్చిందని ఆయన వెల్లడించారు. సర్వే నంబర్లు 87, 88, 89లలో ఉన్న భూములు పూర్తిగా ప్రైవేట్ సంస్థకు చెందినవేనని స్పష్టం చేశారు. ఏబిఎఫ్ఎంఎస్‌కు ఆ భూములతో ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.తమపై ఆరోపణలు చేస్తున్న బక్క ప్రవీణ్, రాజు రోడ్రిక్స్, నల్ల జాన్ తదితరులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే భూములను గతంలో అమ్మకాలు చేస్తూ వ్యాపారం చేసిన వారు, ఇప్పుడు స్కూల్ భూములని చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. వారు పలుమార్లు తన వద్దకు వచ్చి ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చి డబ్బులు తీసుకెళ్లినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన సంతకాలతో కూడిన పత్రాలను మీడియా ముందు ప్రదర్శించారు.సమ్మక్క-సారాలమ్మ జాతర సమయంలో ఆర్టీసీ యాజమాన్యానికి కూడా తమే అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ప్రత్యర్థుల వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, కేవలం ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరలోనే పోలీసుల సమక్షంలో, మీడియా ఎదుట ప్రెస్టన్ భూములను తమ అధీనంలో స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోపణలు కాకుండా ఆధారాలతో మాట్లాడాలని, ఈ భూములపై ఇతరులకు ఎలాంటి అధికారం లేదని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు పెన్షన్ సౌకర్యం కల్పించాలి హైకోర్టు తీర్పు

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్



నల్లబెల్లి, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ 8 వారాలలో అమలు పరచాలని హైకోర్టు తీర్పు నివ్వడం హర్షనీయం హైకోర్టు తీర్పు ఉద్యమకారులకు ఊపిరి పోసినట్టు అయింది ఆనందోత్సవాలలో ఉద్యమకారులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఇన్ని ఏళ్ల పోరాటం ఫలించిందని ఈ సందర్భంగా నల్లబెల్లి మండల తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు తంగేళ్ల భాస్కర్ అన్నారు

# నేటి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

- చీఫ్ సూపరిండిండెంట్ అడపాల ప్రసాదరావు



గార్ల, 24 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) నేటి నుంచి ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ పబ్లిక్ పరీక్షలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (సెంటర్ నెంబర్: 40002) నందు నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరిండెంట్ అడపాల ప్రసాదరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బుధవారం ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటలకు ముగుస్తుందన్నారు. వరుసగా తెలుగు-62, హిందీ-29, సంస్కృతం-4, జీ ఎఫ్ సీ (ఒకేషనల్ )-34 మంది పరీక్షలకు హాజరువుతున్నారని ఆయన తెలిపారు. మార్చి 16 తో పరీక్షలు ముగుస్తాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీ సీ కెమెరాలు, శుద్ధమైన తాగు నీరు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 252 మంది పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.

# కుమ్మెర ఘటనపై రజకుల ఆగ్రహం



దేవరుప్పుల ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న అగ్రకుల పెత్తందారుల దాడిపై దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో రజక సంఘం దేవరుప్పుల మండల అధ్యక్షుడు రెడ్డిరాజుల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డిరాజుల అబ్బసాయిలు ఆధ్వర్యంలో మంగళవారం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై, పోలీసుల ఉదాసీనతపై నిప్పులు చెరిగిన రజక సంఘం నాయకులు. కుమ్మెరలో జరిగిన మల్లయ్య జాతర సందర్భంగా రజక కుటుంబానికి ఆలయ ప్రవేశాన్ని నిరాకరించడంతోపాటు, వారిని నిర్బంధించి దాడికి పాల్పడటం, ఈ క్రమంలో రెండు నెలల పసికందు ప్రాణాలను కోల్పోయిన అమానవీయ ఘటనను రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘం నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తున్నామని అన్నారు. టికెట్ లేనిదే ప్రవేశం లేదని ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అనగా గుడిని శుభ్రం చేసి కడిగి సున్నాలు వేసేది మా కులస్తులు మాకు టికెట్ ఏంటని అడిగిన పాపానికి మాకే ఎదుగు ఎదురు తిరుగుతార అని ఆ రజక కుటుంబాన్ని గంటల పాటు గదిలో నిర్బంధించి చితకబాదడం దారుణమని మండిపడ్డారు. 8 మంది అగ్రకుల దురహంకారులను రక్షించే విధంగానే పోలీసులు వ్యవహరిస్తూ బాధితులపైనే అక్రమ కేసులు బనాయించడంపై మండిపడ్డారు. కేవలం నలుగురిని మాత్రమే అరెస్ట్ చేశారని, హత్య జరిగినా హత్యాయత్నం కేసు మాత్రమే నమోదు చేయడంపై రజకులు భగ్గుమంటున్నారు. ఈ ఘటన అనంతరం కలెక్టర్, ఎస్పీ ఆ గ్రామాన్ని ఇంతవరకూ ఎందుకు సందర్శించలేదని ప్రశ్నిస్తున్నారు. నిందితులకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో బంధుత్వాలు ఉన్నాయని, అందువల్లే పోలీసులు కేసును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తక్షణమే హంతకులందరినీ అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. దాడిని నిరసిస్తూ మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిగారపు రమేష్ రెడ్డిరాజుల నారాయణ సోమయ్య యాదగిరి సత్తయ్య రమేష్ యాకన్న నర్సయ్య చంద్రశేఖర్ కిష్టయ్య అశోక్ రామలక్ష్మి సరోజ భోనగిరి శ్రీను రమేష్ యాదగిరి రజక వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలి

## - టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం వినతి పత్రం అందజేత



ఆత్మకూరు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య ): మంగళవారం సోలార్ ప్యానెల్ అవగాహన సదస్సుకి ముఖ్య అతిథిగా ఆత్మకూరుకి విచ్చేసిన వరుణ్ రెడ్డి కి సమావేశం అనంతరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి ఆన్మాన్ కార్మికుల వివిధ సమస్యలపై, వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సిఎండి మాట్లాడుతూ అన్మాన్ కార్మికులు క్షేత్రస్థాయిలో చాలా కష్టపడుతున్న మాట వాస్తవమే..మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయిస్తా అని చెప్పినట్లు తెలిపారు..ఈ కార్యక్రమం లో హన్మకొండ విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ మధుసూదన్,డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్,పరకాల అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ దేవేందర్,అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు..విద్యుత్ ఉద్యోగులు గుండెబోయిన దామోదర్, లింగాల రవి, ఎం. రాజేందర్,సంపత్ అన్మాన్ కార్మికులు తోట రాజు, కిరణ్, పాల్గొన్నారు..

# ఆత్మకూరులో “అరైవ్ అండ్ అలైవ్” రోడ్డు భద్రతా అవగాహన

ఆత్మకూర్: ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంపొందించేందుకు మంగళవారం “అరైవ్ అండ్ అలైవ్” రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ పరకాల సతీష్ బాబు, ఉన్నతాధికారి మనిషా నెహ్రా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ,సీట్ బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత తమ ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఐదుగురికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ వాడకం వల్ల తల గాయాలు తగ్గి ప్రాణాలు రక్షించబడతాయని అధికారులు వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోచమ్మ ఆలయం నుంచి గూడేపాడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలి, హెల్మెట్ ధరించాలి, సురక్షితంగా ప్రయాణించాలి అనే





సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం కలిగిందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సంతోష్ , ఎస్ఐలు తిరుపతి, సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు వార్డు మెంబర్ల ద్వారా ప్రతి ఒక్కరికి చేరాలి

## - ఎంపీడీవో సింగారపు కుమార్

## - శిక్షణ కార్యక్రమంలో భాగంగా వార్డు మెంబర్లకు అవగాహన కల్పించిన ఎంపీడీవో






నెల్లికుదురు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలు మెంబర్ల ద్వారా ప్రజలందరికీ అందాలని ఎంపీడీవో సింగారపు కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వార్డు మెంబర్లకుపథకాలఅమలుపై అవగాహన కల్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు చేయూత, రాజీవ్ ఆరోగ్యశ్రీ,మహాలక్ష్మి,గృహజ్యోతి,ఇందిరమ్మ ఇల్లు, ఇందిరామహిళాశక్తి, రాజీవ్ గాంధీ సివిల్ అభయహస్తం, వై ఐ ఎస్ యు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం, వనమహోత్సవం, రైతు బీమా వంటి పథకాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మ, స్థానిక పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్,పంచాయతీ కార్యదర్శులు గణేష్,అశోక్, ఉమేష్,శరత్,జానీ పాషా, టి ఓ టి లు వెంకటేష్,రవి,అజీజ్, మురళి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

# సీఎం కప్ పోటీలో రజత పతకం సాధించిన జనగామ జిల్లా వాసులు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ నిర్వహించిన సీఎం కప్ క్రీడలు గ్రామాల నుండి జాతీయ స్థాయికి అనే లక్ష్యంతో జరిగిన పోటీలో పోటాపోటీగా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన భాషబోయిన రమ్య డి /ఓ రాజు కేజీబీవీ హాస్టల్ నర్మెట్ట కరాటే 59 కేటగిరిలో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లాకు రజత పతకం సాధించడం జిల్లాకే గర్వకారణం. దీనికి సహకరించిన డి వై ఎస్ ఓ. కోదండరాం, జి సి డి ఓ గౌస్య బేగం, తరిగొప్పుల ఎంపీడీవో బి.లావణ్య, మరియు నర్మెట్ట ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ ఎస్ ఓ బి.రజిత ఉపాధ్యాయ బృందం పిటి.పగిటిపటి స్వర్ణరాణి, జే కే ఏ ఐ కరాటే జిల్లా సెక్రెటరీ మాస్టర్ కొయ్యడ రవి, యాటెల్లి విక్రాంత్, ఎరవెల్లి బాబు లను కలెక్టర్ రిజ్వాన్ పాషా ప్రశంసలు కురిపించారు.



# గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రనే కీలకం

- వార్డు సభ్యుల శిక్షణ శిబిరం ప్రారంభం
- ఐదు రోజుల పాటు శిక్షణ శిబిరంలో వార్డు సభ్యులు పాల్గొనాలి
- ఎంపీడీవో గుండె బాబు



కమలాపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రనే కీలకం అని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఐదు రోజుల పాటు వార్డు సభ్యుల కు నిర్వ హిస్తున్న శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లా డారు. వార్డు సభ్యులు తప్పకుండా ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని సూచించారు. గ్రామ పంచాయతీ ల పనితీరు,గ్రామపంచాయతీ కి గల అధికారాలు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండటం వార్డు సభ్యులకు కీలకం అన్నారు. గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయ తీగా తీర్చిదిద్దుకోవడంలో వార్డు సభ్యులు ముఖ్య భూమిక పోషించాలని పేర్కొ న్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా శ్రీని వాస్, రాజు కుమార్,శరత్,వెంకటేష్ ఉంటారని తెలిపారు.

# జనగామ అభివృద్ధికి మేము ఆటంకం కాదు కానీ నష్టపరిహారం ఇవ్వండి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ ): జనగామ నుండి దుద్దెడ వరకు వెళ్లే బైపాస్ రోడ్డులో నేషనల్ హైవే 365బి పరిధిలో మా ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించకుండానే ఎన్‌హెచ్ అధికారులు రోడ్డు పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నారు.మేము కష్టపడి కొనుగోలు చేసిన ప్లాట్లలోంచి బైపాస్ రహదారి తీస్తున్నట్లు తెలుపుతూ, నష్టపరిహారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి పరిహారం అందించలేదు. సర్వే నెంబర్లు మిస్‌మ్యాచ్ అయ్యాయని కారణం చూపుతూ మా వినతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాము.మాకు ఎలాంటి నోటీసులు లేదా ముందస్తు సమాచారం ఇవ్వకుండా మా ప్లాట్లను గుర్తించలేని విధంగా చదును చేసి పనులు చేపడుతున్నారు. ఈ విషయమై ఆర్డీవో గారిని పలుమార్లు కలిసినా సరైన స్పందన లభించలేదు. నష్టపరిహారం చెల్లించకుండా పనులు చేయవద్దని కోరుతూ ప్లాట్ల వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టడం జరిగింది. అంతేకాక, నిరాహార దీక్ష ద్వారా కూడా మా ఆవేదనను వ్యక్తం చేసాము.నష్టపరిహారం చెల్లించని పక్షంలో మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాము. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము.ఈ నిరసన కార్యక్రమంలో జనార్ధన్, ఎస్.కే. అమీన్ షా, విజయ్, భూపతిరెడ్డి, వెలంగిని, జగన్మోహన్, అండాలు, సునిత రేణుక, లలిత, ఉమారాణి, సిద్ధిలింగం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు కీలకం

- ఏసిపి ప్రశాంత్ రెడ్డి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య): రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రచారం రెండో దశలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి హాజరై 'హెల్మెట్ ధరించడం' అనే డే--2 అంశంపై వాహనదారులు, యువత, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే బాధ్యత కూడా అని తెలిపారు. రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ వినియోగం వల్ల ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రమాణిత హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. నాణ్యతలేని హెల్మెట్లు తగిన రక్షణ ఇవ్వలేవని, వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించి ప్రమాదాల సంఖ్యను తగ్గించడం ఈ ప్రచారం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ రమేష్, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన జర్నలిస్టు నాయకులు



హనుమకొండ , ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్ట్ లతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటేషన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్టలతో పాటుగా మిగతా యూనియన్ ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్య మని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డెస్క్ జర్నలి స్టులకు గతంలో వలే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్‌కు అందజేశారు. కార్యక్ర మంలో టీయూడబ్ల్యూజ్జె రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, బిఆర్‌లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధా కర్, రాజ్ కుమార్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేశవ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలిస్టులు శంకేషి శంకర్ రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్, బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్, సంపత్ రావు,కిరణ్‌రెడ్డి,వెంకటేశ్వర్లు,ఎం.సుధాకర్,శ్రీకాంత్,వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెడ్లపై రజకుల ఆగ్రహం

- కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన పై నిరసన
- పసికందు మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి



కమలాపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర లో రజక కుటుంబం పై జరిగిన దాడిని కమలాపూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు మిరిపూరి విజయ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం రజక సంఘం అధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి లో రాస్తారోకో నిర్వహించారు. అగ్ర కులాల ఆధిపత్యం నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రెండు నెలల పసికందు మృతికి కారణమైన 8 మంది రెడ్ల పై మర్డర్ కేసు నమోదు చేసిన మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ యుగం లో కూడా కులం పేరుతో ఇన్ని దాడులు జరుగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దాడులను కట్టడం చేయడం లో ఎందుకు విఫలం అవుతున్నాయని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందించాలని,ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని,బీసీ ల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోడెపాక రవీందర్, మండల కార్యదర్శి చంద్రమౌళి,ఉపాధ్యక్షులు కొలిపాక రాకేష్,కోశాధికారి వైనాల సాంబయ్య, సహాయ కార్యదర్శి వైనాల ఐలయ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పసిపాప మృతికి కారణమైన అగ్రకులోన్మాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు శ్రీశైలం




కొత్తగూడ ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో, జరిగిన ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదిం చుకునేలా చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి(రజక)కుటుంబంపై ఆధిపత్య రెడ్డి కుల దౌర్జన్యం ప్రదర్శించి, ఐదు నెలల పసి కందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురహ ంకారానికి నిదర్శనంగా ఉన్న ఈ ఘటనను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ నాయకులు ఇ శ్రీశైలం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూడాలని వారు అన్నారు. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులు ఉద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఇతర అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.మల్లన్న దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే ఐదు నెలల పసికందును హత్య చేయడం మానవత్వానికకే మచ్చ, అత్యంత క్రూరత్వంఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నింది తులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగి స్తున్నాయి. ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల, సామా జిక అణ చివేత పట్ల ఆమోదాన్ని తెలియజేస్తున్నాయిమహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కులనిర్మూలనకు పోరా డాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు.